

సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

సోమవారం 28 ఏప్రిల్ 2025 పేజీలు 8


## డబ్బు లేనిది...

# హౌస్ నెంబర్ రాదు..!



- హౌస్ నెంబర్ కేటాయింపుకు బిల్ కలెక్టర్లు రూ.10 నుండి 20 వేల వరకు వసూళ్లు..!
- - అవినీతికి అడ్డాగా మారిన వికారాబాద్ మున్సిపల్
- ఒక్కో పనికి.. ఒక్కో రేటు ఫిక్స్ చేసిన అధికారులు...
- మితిమీరిపోతున్న బిల్ కలెక్టర్ల ఆగడాలు..
- ప్రత్యేక అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్ పాలనలో కూడా ఆగని అవినీతి
- వికారాబాద్ మున్సిపల్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలంటున్న పట్టణ వాసులు



వికారాబాద్ మున్సిపల్ కార్యాలయం

**వికారాబాద్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27):**

వికారాబాద్ మున్సిపల్ అవినీతికి అడ్డాగా మారింది. ఎప్పుడు లేనంతగా ప్రస్తుతం మున్సిపల్లో విధులు నిర్వహిస్తున్న అధికారులపై అనేక అవినీతి ఆరోపణలు మూటగట్టుకుంటున్నారు. ప్రజలకు సేవలు అందించాల్సిన మున్సిపల్ అధికారులు, ఇప్పుడు సేవల్ని సొమ్ముతో కొలుస్తున్నారు. ముఖ్యంగా మున్సిపల్లోని రెవెన్యూ సెక్షన్లో పని చేస్తున్న బిల్ కలెక్టర్లు వ్యవహరించే తీరు విమర్శలకు ధారి తీస్తుంది. మున్సిపల్ పరిధిలో ఎక్కడైనా ఇళ్లు నిర్మాణం చేసినా బిల్ కలెక్టర్లు అక్కడికి వాలిపోయి హౌస్ నెంబర్ల కోసం డబ్బులు వసూళ్లు చేస్తున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన విధానం ప్రకారం, హౌస్ నంబర్ కేటాయింపులో ఎటువంటి ఫీజులు ఉండవు. మున్సిపల్ పరిధిలో అనుమతులు తీసుకొని ఇంటి నిర్మాణం పూర్తి చేసిన తరువాత ఇంటి యజమాని మున్సిపల్ అధికారులకు సమాచారం ఇస్తే సంబంధిత వార్డు బిల్ కలెక్టర్ ఇంటి నిర్మాణ స్థితిని పరిశీలిస్తారు. పరిశీలన తరువాత ఇంటి యజమాని ద్వారా అనుమతుల పత్రాలు స్వీకరించి ఆర్ఎస్ఐ, ఆర్డీలకు అందజేయగ వారు మున్సిపల్ కమీషనర్ కు ఫార్వడ్ చేయడంతో ఆయన ఇంటి పత్రాలను పరిశీలన అనంతరం అప్రూవల్ చేసిన వెంటనే హౌస్ నెంబర్ కేటాయించడం జరుగుతుంది. ఈ ప్రక్రియ వారం రోజులలోపే ఇంటి నెంబర్ ఇవ్వాల్సి ఉంటుంది. కాని వికారాబాద్ మున్సిపల్లో దీనికి పూర్తిగా విరుద్ధంగా కొనసాగుతుంది. ఇంటి నిర్మాణానికి అనుమతులు పొందాలన్నా డబ్బులు ఇవ్వాలి.. నిర్మాణం పూర్తి అయిన తరువాత ఇంటి నెంబర్ కెటాయించాలన్నా డబ్బులు ఇవ్వాల్సిందే.. ఇందులో ఇంటి అనుమతులకు ఒక రేటు... హౌస్ నెంబర్కు మరో రేటుగా మున్సిపల్ అధికారులు కేటాయించారు. ఇలా బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న అధికారుల పై పట్టణ ప్రజలు మండిపడుతున్నారు. ఇంటి ని ర్మాణం



మిగతా 3లో

## ఆపద్బాంధవుల

# ఆకలి కేకలు

- వర్క్ ఫుల్ జీతాలు నిల్
- అర్ధాకలితో ఉద్యోగుల కేకలు
- అరకొర జీతాలతో ఉద్యోగుల పస్తులు
- 15నెలలుగా జీతాలు ఇవ్వని ప్రభుత్వం

**మేడ్చల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27) :**




ఆరోగ్య శ్రీ సేవల్లో భాగంగా 108 అంబులెన్స్ సర్వీసులు ప్రజల్లో ఎంత ప్రాచుర్యం పొందాయో అదే స్ఫూర్తితో

మిగతా 3లో

## తాండూరు లో "తుష్ తుష్ " అన్నా

# బిఆర్ఎస్ పార్టీ...



మిగతా 3లో

- తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ ఎక్కడ...?
- సభకు వెళ్లే వ్యక్తికి ఐదు వందలు పంపిణీ
- సభకు వెళ్ళడానికి పెద్దగా ఆసక్తి చూపని పార్టీ శ్రేణులు

**తాండూరు,మేజర్ న్యూస్ :(ఏప్రిల్ 27):**

భారత రాష్ట్ర సమితి పార్టీ ఇరవై ఐదు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం నాడు వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో ధూమ్ ధామ్ గా ఆ పార్టీ రజతోత్సవ సభను ఏర్పాటు చేసింది. ఈ సభకు తెలంగాణ

# చలో వరంగల్‌లో రజతోత్సవ సభ

**చరిత్రలో నిలిచిపోయేలా బిఆర్ఎస్ -- జిల్లేడు- చౌదరి గూడెం మండల ము నుండి భారీ సంఖ్యలో బయలుదేరిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు**



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( ఏప్రిల్: 28): చౌదరి గూడెం మండల పరిధిలోని అన్ని గ్రామాల నుండి భారీ సంఖ్యలో బయలుదేరిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు. మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సయాద్ హఫీజ్ మాట్లాడుతూ షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గారి ఆదేశాల మేరకు ఆదివారం నాడు ఉదయం నుంచి భారీ సంఖ్యలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తల ను చలో వరంగల్ తీసుకురావాలని కోరారని ఆయన తెలిపారు.%అ%. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ హఫీజ్ ఆధ్వర్యములో మండలంలో నీ అన్ని గ్రామాల నుంచి భారీ సంఖ్యలో బయలుదేరి నట్లు ఆయన తెలిపారు. దారులన్నీ వరంగల్ వైపే కదులుతున్న గులాబీ దండు జెండా పట్టి బండిఎనుక బండి కట్టి అన్నటు కనిపిస్తుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసమే పుట్టిన పార్టీ 15. సంవత్సరాలు కష్టపడి సాధించిన ఉద్యమనాయకుడు కే సి ఆర్ అని ఆయన అన్నారు. గత పది సంవత్సరాలుగా బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉంది. తెలంగాణకు ఎన్నో పథకాలు అమలు చేసిందని ఆయన తెలిపారు.%అ%. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ పాడ కంటి వెంకటేష్. సింగిల్ విండో డైరెక్టర్ జబ్బార్. హోటల్ అజ్మర్. బంగారు రాములు. గొల్ల శ్రీను. కోనేరు నర్సింగ్ రావు. మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు మీది గడ్డ బాబూరావు. బంగారు రామచంద్రయ్య. తుం పల్లి యాదయ్య. నర్సింలు. ఇంద్రా నగర్ జబ్బార్. అక్రమ్ , గుఱ్ఱం పల్లి వడ్ల శ్రీనివాస్. పేదకుర్వ మల్లేష్. కే. శ్రీనివాస్ రెడ్డి. బైరం పల్లి అంజయ్య. తదితరులు బయలు దేరిన బి ఆర్ ఎస్ నాయకులు..

## పహల్గామాలో హిందూ యాత్రికుల పై జరిగిన దాడిని నిరసిస్తూ ఇంజాపూర్‌లో కొవ్వొత్తుల ర్యాలీ




తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( ఏప్రిల్ 27 ) : కాశ్మీర్ పహల్గామాలో హిందూ యాత్రికులపై టెర్రరిస్టుల దాడిని నిరసిస్తూ శనివారం బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కొండ్రు పురుషోత్తం ఆధ్వర్యంలో ఇంజాపూర్ హనుమాన్ మందిరం నుండి కమాన్ వరకు క్యాండిల్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఉగ్రదాడిలో మరణించిన హింధువులకు నివాళులర్పించి మౌనం పాటించారు. ఈ సందర్భంగా కొండ్రు పురుషోత్తం మాట్లాడుతూ కాశ్మీర్ పహల్గామ లో హిందువుల పై జరిగిన ఉగ్రదాడికి ప్రతి చర్యగా కేంద్ర ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుంటుందన్నారు. ఉగ్రదాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కోశాధికారి బచ్చిగళ్ళ రమేష్, యువ మోర్చా రాష్ట్ర ప్రోటోకాల్ కన్వీనర్ నోముల కార్తీక్ గౌడ్, ఎస్ టి మోర్చా రాష్ట్ర కోశాధికారి దారవత్ శ్రీనివాస్ నాయక్, మాజీ కౌన్సిలర్ కడారి శ్రీలత అనిల్ కుమార్, మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు తూళ్ళ నరసింహ గౌడ్, జిల్లా యువమోర్చా నాయకులు మల్లెల ప్రేమ్ సాయి, బిజెపి నాయకులు కందాల బల్దేవ్ రెడ్డి, కమదానం మోహన్ గౌడ్, నక్క రవీందర్ గౌడ్, మల్లెల ఉపేందర్, మల్లెల రామకృష్ణ, మల్లెల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మన్‌కి బాత్ 121వ కార్యక్రమం.



మణికొండ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27)ః మణికొండ మున్సిపల్‌లోని బిజెపి పార్టీ శాఖ కార్యాలయంలో భారత ప్రధాని నరేంద్రమోది మన్‌కి బాత్ 121వ కార్యక్రమాన్ని నాయకులు స్థానికులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా మోది మాట్లాడుతూ పెహల్గమ్‌లో జరిగిన ఉగ్ర వాధుల ఘటన తనను ఎంతో మనోవేదనకు గురి చేసిందన్నారు. ఉగ్రవాదం పై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిజెపి అధ్యక్షులు బి. రవికాంత్‌రెడ్డి, రాష్ట్ర స్పోక్ పర్సన్ షోరెడ్డి కిషోర్‌రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ చిలుకూరి బీరప్ప, మాజీ ఎంపిటిసి ఎం. రాఘువరెడ్డి, ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు బి. శివకుమార్ ఎస్సి మోర్చా అధ్యక్షులు వినోద్ డి, రాజేష్, బి.కుమార్, రేఖ ఆనంద్‌రావు, బి. శివానంద్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ సభకు తరలిన చేవెళ్ల బీఆర్ఎస్ నాయకులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 27) ః చేవెళ్ల మండలంలోని వివిధ గ్రామాల నుంచి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వరంగల్‌లోని ఎల్కతుర్తి జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు తరలివెళ్లారు. ఆదివారం ఉదయం నాయకులు తమ తమ గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా డీసీఎంఎస్ మాజీ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ.... చేవెళ్ల మండలం నుంచి ఛలో వరంగల్ సభకు పెద్ద ఎత్తున్న తరలివెళ్లడం జరిగిందని, తెలంగాణలో రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## చేపలు పట్టడానికి వెళ్లి ఓ వ్యక్తి మృతి



శంకర్పల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 28) చేపలు పట్టడానికి వెళ్లి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని బుల్కాపూర్ గ్రామ శివారులో చోటుచేసుకుంది. శంకర్పల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గడ్డం లక్ష్మయ్య (44), ఆదివారం రోజున బుల్కాపూర్ గ్రామ శివారులో గల గూడెపు ఓడక కుంటలో(చెరువు) లో చేపలు పట్టడానికి వెళ్లి, ఇంటికి తిరిగి రాకపోవడంతో భార్య జయమ్మ చుట్టుప్రక్కల ఎక్కడ వెతికిన కనబడకపోవడంతో, మధ్యాహ్నం 12 సమయంలో అక్కడ చెరువులోకి చూడగానే భర్త శివంగా పడి ఉండడం చూసిందని తెలిపారు. తన భర్తకు గతంలో కూడా మూర్చ,ఫిట్స్ వస్తుందని, గతంలో కూడా నాలుగైదు సార్లు ఫిట్స్ వచ్చి కింద పడిపోయేవాడని తెలిపింది. ఇప్పుడు కూడా చెరువులోకి వెళ్లగానే ఫిట్స్ వచ్చి ఉంటుందని, దీనివల్ల చనిపోయి ఉంటాడని పోలీసులకు సమాచారం ఇచ్చింది. వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నారు. భార్య జయమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వరంగల్ బహిరంగ సభకు భారీగా తరలి వెళ్లిన బి ఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు

– జండా ఊపి వాహనాల ర్యాలీని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27)బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వరంగల్ ఎల్కతుర్తి లో నిర్వహిస్తున్న పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవ రజతోత్సవ సభకు ఆమనగల్లు పట్టణంతోపాటు. మండలంలోని వివిధ గ్రామాల నుండి బి ఆర్ఎస్ శ్రేణులు నాయకులు పార్టీ కార్యకర్తలు అభిమానులు మాజీ ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. వారి వాహనాలను కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జయపాల్ యాదవ్ జెండా ఊపి వాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ ఎల్కతుర్తి సభకు నియోజకవర్గంలోని టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు కార్యకర్తలు ,అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కందవాడలో హార్టికల్చర్ రైతు సదస్సు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 27) ః చేవెళ్ల మండలం కందవాడ గ్రామంలో హార్టికల్చర్ విద్యార్థులు రైతు సదస్సు శనివారం నిర్వహించారు. ఉద్యాన పంటల సాగుతో రైతులకు అధిక లాభాలు వస్తాయని శ్రీకొండా లక్ష్మణ్ హార్టికల్చర్ యూనివర్సిటీ మోజర్ల 2021బ్యాచ్ విద్యార్థులు స్వాతి, అఖిల, ప్రీతి, లావణ్య, రచన, అఖిల, శారద, సంతోష, సానియా, ప్రిన్సిపాల్ సైంటిస్ట్ పూల పరిశోధన స్థానం డా. జ్యోతి, సైంటిస్ట్–ప్రణీత్‌కుమార్, అసిస్టెంట్ ప్రొపెసర్ డా.శ్రీనివాస్ రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. ఉద్యాన పంటలు సాగుతో పాటు సమగ్ర సస్యరక్షణ, సేంద్రీయ వ్యవసాయం, పచ్చిరొట్టె పైర్లు, బహుళ అంచెల పంట సాగు, ఏడాది పొడవున పంటల సాగు, అంతర పంటలు, 0శాతం కోల్డ్ స్టోరేజ్, పట్టు పురుగుల పెంపకం, సౌరబిందు, సేద్యం, భూసారా పరీక్షల గురించి తెలిపారు.

## కరాటే శారీరక అభివృద్ధి, ఆత్మరక్షన పెంచుతుంది : కరాటే మాస్టర్ యాదగిరి



కందుకూరు, మేజర్‌న్యూస్( ఏప్రిల్ 27): కరాటే శారీరక అభివృద్ధితో పాటు, ఆత్మరక్షణకు ఎంతో ఉపయోగ పడుతుందని కరాటే మాస్టర్ యాదగిరి అన్నారు. మండలంలోని లేమూర్‌లో కె. యాదగిరి ఆధ్వర్యంలో కలర్‌బెల్ట్ ఎగ్జామ్ నిర్వహించారు. పలు గ్రామాల నుండి శిక్షార్థులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఏ.మేఘునాథ్‌రెడ్డి, కె.రాణప్రతాప్‌రడ్డి, డిల్లీ శ్రీధర్, ఎడ్ల నారాయణ, సీహెచ్ అంజనేయులు, శ్రీధర్, సీహెచ్ బాల్‌రాజ్, మాస్టర్స్ శివ, నాగరాజు, మహిపాల్, శ్రీధర్, భాస్కర్, అనూష, మహాలక్ష్మి, వైశాలి, ఆదిత్య, యుగేందర్, నవీన్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# డబ్బు లేనిది.. హౌస్ నెంబర్ రాదు..!

(మొదటి పేజీ తరువాయి..)

తరువాత ఇళ్లు పరిశీలనకు వచ్చే బిల్ కలెక్టర్లు బహిరంగంగా డబ్బులు డిమాండ్ చేస్తున్నారని పలువురు తెలుపుతున్నారు. సాధారణంగా ఇంటి నిర్మాణ స్థితిని బట్టి బ్యాక్స్ కేటాయింపు ఉండడంతో మీరు ఇంటిని ఉన్నత స్థాయిగా కట్టుకున్నారు కాబట్టి మీకు ఎక్కువ ట్యాక్స్ వేయవాల్సి వస్తుందని మీకు తక్కువ ట్యాక్స్ వెయాలంటే ఇళ్లు సాధారణ స్థితిలో నమోదు చేస్తే ట్యాక్స్ తక్కువ వస్తుందని ఇలా చేయడానికి తమకు డబ్బులు ఇవ్వాలని బిల్ కలెక్టర్లు డిమాండ్ చేస్తున్నట్లు ప్రజలు బహిరంగంగా చెప్పుకుంటున్నారు. ఇలా ప్రతి ఇంటి నెంబర్ వద్ద రూ.10 వేల నుండి 20 వేల వరకు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఇలా వసూలు చేసిన డబ్బులను మున్సిపల్ కార్యాలయంలో టేబుళ్ల వైజ్ గా పెద్ద సారు వరకు ఇవ్వాల్సి ఉంటుందని ప్రచారం జరుగుతుంది. ఒక వేల డబ్బులు ఇవ్వకుంటే ఇంటి నెంబర్ కోసం నెలల తరబడి మున్సిపల్ కార్యాలయం చుట్టు తిరిగినా ఫలితం ఉండదని పలువురు తెలుపుతున్నారు.

**అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ అధికారి....**

వికారాబాద్ మున్సిపలో ఏ నాడు లేని విధంగా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఓ అధికారిపై అనేక అవినీతి ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. రెవెన్యూ, శానిటేషన్, ఇంజనీరిగ్ సెక్షన్లో డబ్బులు ఇవ్వంది ఫైల్లు ముందుకు సాగడం లేదని చర్చలు జరుగుతున్నాయి. అయితే సాధారణ వ్యక్తి నుండి రాజకీయ నాయకుడి వరకు మున్సిపల్లోని ఓ ప్రధాన అధికారిపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అతను డబ్బులు ఇవ్వంది ఏ ఒక్క పని కూడా చేయడని, అతను వచ్చిన తరువాతనే మున్సిపల్ వ్యవస్థ అస్తవ్యస్థంగా తయ్యారైందని స్వయంగా కొందరు మున్సిపల్ సిబ్బందే చర్చించుకుంటున్నారు.

**ప్రత్యేక అధికారి,జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ ప్రత్యేక దృష్టి పెట్టాలి......**

వికారాబాద్ మున్సిపల్లో ప్రత్యేక అధికార పాలన కొనసాగుతునప్పటికి అవినీతి మాత్రం ఆగడం లేదు. ప్రత్యేక అధికారి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్ మున్సిపల్ అధికారులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్థానికులు కోరుతున్నారు. అధికారులు ప్రజలకు చేసే సేవలు పారదర్శంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలంటున్నారు. అవినీతికి అలవాటు పడిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఆపద్బాంధవుల ఆకలి కేకలు



మూగజీవాలకు చికిత్స అందించాలనే ఉద్దేశంతో అప్పటి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 1962 సంచార పశు వైద్య సంచార వాహనాలను రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి ఒకటి చొప్పున మొత్తం 100 అంబులెన్స్ లను 2017వ సంవత్సరంలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారు. 1962 వాహనాలు గ్రామీణ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో మూగజీవాలకు వైద్యం అందిస్తూ పాడి రైతుల మన్ననలు పొందుతున్నాయి. ఒక్కో అంబులెన్స్ కు ఒక పశు వైద్య అధికారి, పారావేట్ డ్రైవర్, హెల్పర్ లు ఉండగా రాష్ట్ర వ్యాప్తంగా 400 మంది సిబ్బందితో సేవలు అందిస్తున్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే వాహన సిబ్బందికి సకాలంలో జీతాలు రాక అప్పుల్లో కూరుకుపోతున్నారు. గత 15 నెలలుగా ప్రభుత్వం 1962 సంచార వాహనాలను నిర్వహిస్తున్న సంస్థకు నిధులు చెల్లించకపోవడంతో 13 నెలలుగా సంస్థ ఉద్యోగులకు సొంతంగా జీతాలు చెల్లిస్తుంది. 3 నెలలకు ఒక సారి ఒక నెలకు సంబందించి జీతాలు సంస్థ చెల్లించినా అరకొర జీతంతో పూట గడవడమే కష్టంగా మారిందని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగులకు జీతాలు నిలిపివేయడంతో ఉద్యోగుల భవిష్యత్తు అగమ్యగోచరంలా మారింది. ప్రభుత్వం నిధులు సకాలంలో ఇవ్వకపోయినా క్షేత్ర స్థాయిలో సేవలకు అంతరాయం కలగకుండా సేవలు అందిస్తున్నా ప్రభుత్వం నిధులు విడుదల చేయటంలో జాప్యం చేస్తోందని ఉద్యోగులు వాపోతున్నారు.

**అరకొర జీతాలతో ఉద్యోగుల పస్తులు :**

1962 సంచార వాహన వైద్య సేవలో సేవలు అందించే సిబ్బందికి అరకోర వేతనాలు అందుతున్న సేవల పట్ల అంకితభావంతో పనిచేస్తూ తమ నిబద్ధతను చాటుతున్నారు. అయినప్పటికీ ప్రభుత్వం అరకొర వేతనాలు అందిస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పశు వైద్యానికి అందించే నిధులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా అందిస్తున్న ప్రస్తుతం పని చేస్తున్న వైద్యులకు రూ.35 వేలు, అసిస్టెంట్ కు రూ.14 వేలు, డ్రైవర్లకు రూ.8 వేలు మాత్రమే చెల్లిస్తున్నారని, కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పశు వైద్యునికి రూ.56 వేలు, అసిస్టెంట్ కు రూ.20 వేలు, డ్రైవర్ కు రూ.18 వేల చొప్పున చెల్లించాలని నిబంధన ఉన్న అమలు చేయడం లేదని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సకాలంలో నిధులు విడుదల చేసి నిబంధనల ప్రకారం వేతనాలు చెల్లించాలని ఉద్యోగులు కోరుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిధులు విడుదల చేసి పెండింగ్ వేతనాలు చెల్లించకపోతే ఆగస్టు నెలలో సమ్మెకు దిగుతామని ఉద్యోగ సంఘాల నేతలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## సకాలంలో వేతనాలు అందలేక ఇబ్బందులు పడుతున్న

**: తిరుపతి, 1962 వాహన పైలట్**



ప్రతి నెల జీతం సరైన సమయానికి రాకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్న. ఈఎం ఐలు, ఇంటి అద్దె, చిట్టీలు, స్కూల్ ఫీజులు చెల్లించలేక... అప్పులు చేయలేక... చేసిన అప్పులు తిరిగి చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నాము. ఇప్పటికైనా ప్రభుత్వం మా జీతాలు వెంటనే అందించాలి.

# తాండూరు లో "తుష్ తుష్ " అన్నా బిఆర్ఎస్ పార్టీ...

(మొదటి పేజీ తరువాయి..)

నలుమూలల నుండి బడా నేతల నుండి పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు.సభ జరిగే ఒక్క రోజు ముందే ఆయా నియోజకవర్గాలలో పార్టీ ఎమ్మెల్యేలు, తాజా మాజీ ఎమ్మెల్యేలు,మాజీ ఎమ్మెల్యేలు స్థానికంగా సమావేశాలు ఏర్పాటు చేసి పార్టీ శ్రేణులను సిద్ధం చేసి సభకు తరలించారు.ఐతే చాలా చోట్ల పరిస్థితి హుషారుగా ఉండగా అందుకు భిన్నంగా వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం లో కనిపించింది అని పలు వురు పేర్కొన్నారు.తాండూరులో మాత్రం సభ కన్న ముందురోజు, సభ జరిగే రోజు తాజా మాజీ ఎమ్మెల్యే పంజుగుల రోహిత్ రెడ్డి రాలేదు అని ఆ పార్టీ కి చెందిన కొందరు నేతలు, ఇతరులు గుసగుసలాడుతున్నారు.పార్టీ ముఖ్యమైన సభకు పార్టీ శ్రేణులను తరలించడానికి తాజా మాజీ ఎమ్మెల్యే స్థానికంగా ఉండకపోవడం ఏమిటీ అని కొందరు విమర్శలు చేశారు.మాజీ ఎమ్మెల్యే లేనప్పుడు ఆయన తండ్రి విఠల్ రెడ్డి వివిధ ప్రోగ్రామ్స్ కు వస్తుంటారు అని ఆయన కూడా రాలేదు అని వారు పేర్కొన్నారు.పార్టీ శ్రేణులను సభకు తరలించడానికి మండలాల వారిగా కొందరి నేతలకు బాధ్యతలు అప్పగించిన కొందరు నామ మాత్రంగా ఏర్పాట్లు చేశారే తప్ప సవ్యంగా జరుగలేదు అని విమర్శలు ఉన్నాయి. తాండూరు టౌన్ లోని పార్టీ శ్రేణుల కోసం వివిధ వాహనాలు ఏర్పాటు చేయగా,నియోజకవర్గం లోని తాండూరు, పెద్దేముల్,యాలల, బషీరాబాద్,కోట్ పల్లీ, మండలాలకు బస్ లు ఏర్పాటు చేశారు.ఒక్కొక్క ఎంపీటీసీ స్థానంకు ఒక్క బస్ ను, పెద్ద గ్రామాలకు అదనంగా బస్ లు ఏర్పాటు చేశారు.సభకు వెళ్లే వారికి ఒక్కొ క్కరికి ఐదు వందల రూపాయలచొప్పున పంపిణీ చేశారు.కొన్ని గ్రామాల నుండి వెళ్లిన బస్ లు అరకొరగా ఖాళీగానే వెళ్లాయి.కొందరు సభకు వెళ్లకుండానే మార్గ మధ్యలోనే జంప్ జలనీలుగా మరి తమ తమ గూటికి చేరుకున్నారు, గతంలో రోహిత్ రెడ్డి ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు ఆయన చుట్టూ చుట్టూ తిరిగి కిచెన్ క్యాబినెట్ లో హావ నడిపించిన కొందరు ఇప్పుడు అక్కడ తొక్కి చూడడం లేదు, మిగితా టైంలో వారి జాడ ఉండదు అని,కొందరు మాత్రం పార్టీ సేవలోనే ఉంటున్నారు అని ఆ పార్టీకి చెందిన వారు కొందరు అంటున్నారు.పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటూ, కాంగ్రెస్ పార్టీ ని ఎదురు కోవడానికి పార్టీకి చెందిన నేతలు ముందుకు రావాలి అని ఆ పార్టీకి చెందిన పలువురు కోరుతున్నారు, పార్టీ అధిష్టానం తాండూరు నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టిపెట్టాలి అని పలువురు కోరుతున్నారు.

## మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన అందెల140 కోట్ల మంది భారతీయుల సంఘీభావమే అతిపెద్ద బలం




బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 27):మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి వీరకర్ణ రెడ్డి, రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి ల ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గ బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామం బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు కార్పొరేషన్ నాయకులతో కలిసి వీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా నరేంద్ర మోడీ దేశంలోని వివిధ వ్యక్తులు, సంస్థల స్ఫూర్తిదాయక విజయాలు ప్రస్థానం గురించి తన ప్రసంగంలో క్లుప్తంగా వివరించారని తెలిపారు. అదేవిధంగా పహల్గామ్ లో జరిగిన ఉగ్రవాదుల దాడిని గురించి విచ్చేసిన అతిథులు మాట్లాడుతూ... కాశ్మీర్ లో గత కొన్ని సంవత్సరాల నుంచి అన్ని రంగాల ప్రజలు సంతోషంగా జీవిస్తున్నారని, పర్యాటకుల సంఖ్య పెరగడంతో కాశ్మీర్ లోని ప్రజల ఆదాయ అవకాశాలు మెరుగయ్యాయని తిరిగి కాశ్మీర్ ప్రశాంతంగా ఉండడం చూసి దేశ శత్రువులు ఓర్వలేకపోయారని మళ్ళీ అంతా నాశనం చేయాలని పెద్ద కుట్రను అమలు చేశారని అన్నారు. ఉగ్రవాదం పై జరుగుతున్న ఈ పోరులో దేశ ఐక్యత, 140 కోట్ల మంది భారతీయుల సంఘీభావమే అతిపెద్ద బలమని వాళ్ళు తెలిపారు. ఉగ్రవాదం పై మన పోరాటంలో 140 కోట్ల మంది భారతీయులకు ప్రపంచం అండగా నిలుస్తుందని, ఈ దాడికి పాల్పడిన వారి పైన, కుట్ర దారుల పైన కఠిన చర్యలు తీసుకుంటామని భారత ప్రజలకు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కార్పొరేషన్ మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ బీఎంసీ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి తోపాటు వివిధ మోర్చాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కెపిఆర్ కాలనీ వాసులందరికి విజ్ఞప్తి...




మణికొండ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27)ః కాలనీలలో ఇష్టానుసారంగా వాహనాలు నిలపడం ద్వారా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కుంటున్నామని కెపిఆర్ కాలనీ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రసిడెంట్ గంగాధర్‌రావు అన్నారు. ఆదివారం మణికొండ మున్సిపల్‌లోని కెపిఆర్ కాలనీలోని మాజీ కౌన్సిలర్ రామక్రిష్ణారెడ్డితో పాటు పలువరు స్థానికులు కలిసి రోడ్ నెంబర్ 1 నుండి ర్యాలి తీయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్ కి ఇరువైపుల ఇష్టానుసారంగా వాహనాలు నిలపడం ద్వారా అంబెలెన్సు, స్కూల్ బస్సులకు ఇబ్బంది కలుగుతుందని, ఈ పరిస్థితిని ప్రతి ఒక్కరు అర్థం చేసుకొవాలని పార్కింగ్ వారి వారి స్థలాలలో నిలుపుకొవాలని అన్నారు. అందరం కలిసి కాలనీని మరింత అభివృద్ధి బాటలో తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్‌రెడ్డి, గంగాధర్‌రావు, సింహరాజారెడ్డి, గణేష్‌రెడ్డి, సురేష్, శ్రీధర్, హరిష్, మురళి, శంకర్‌ప్రసాద్, దినేష్‌రెడ్డి, శివారెడ్డి, రవికాంత్‌రెడ్డి స్థానికులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యులపై ఉగ్రదాడి పిరికిపంద చర్య



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 27): జమ్మూ కాశ్మీర్ పహల్‌గామ్‌లోని బైసరన్ మైదాన ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడి పిరికిపంద చర్య అని నాయకులు రాణప్రతాప్‌రెడ్డి, మూల హన్మంత్‌రెడ్డి, డిల్లీ శ్రీధర్, చిన్నగల్ల అంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. కాశ్మీర్‌లో ఉగ్రదాడిలో మరణించన వారు ఆత్మకు శాంతి చేకూరాలని మండలంలోని లేమూర్‌లో కొవ్వొత్తులో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మంచాల భాస్కర్, పవన్ రెడ్డి, మధుకర్‌రెడ్డి, దేవేందర్, రాజభూషణం,ఏ.రవీందర్,సురేష్, రత్నం, రాములు, సుధాకర్, శ్రీను, దాసు, రవీందర్‌రెడ్డి,కిషన్, బిక్షపతి, ప్రవీణ్, స్వామి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరిన మాజీ వార్డుసభ్యుడు



నందిగామ, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 27): నందిగామ మండలం చేగూర్ గ్రామానికి చెందిన తాజా మాజీ వార్డుసభ్యులు లెంకపోతుల రవిగౌడ్ కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్‌లో చేరారు. ఈమేరకు ఆదివారం మాజీ సర్పంచ్ మామిళ్ళ సంతోషవిఠల్ ఆధ్వర్యంలో గ్రామంలో నిర్వహించిన బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవంలో మాజీ వార్డుసభ్యులు రవిగౌడ్ కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా బిఆర్ఎస్‌లో చేరిన రవిగౌడ్‌కు మాజీ సర్పంచ్ ఆ పార్టీ కాండువా కపిప సాధరంగా బిఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 27): బీఆర్ఎస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా వరంగల్ ఎల్కతుర్తిలో నిర్వహిస్తున్న 25 వ ఆవిర్భావ దినోత్స వంను పురస్కరించుకొని సిల్వర్ జూబ్లీ రజతోత్సవాలకు బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రావులకోళ్ల నాగరాజ్ తరలివెళ్లారు. వందలాది మంది కార్యకర్తలు వ రంగల్ సభకు బయలుదేరారు. మొదట కార్పోరేషన్ పరిధిలోని ఆరె మైసమ్మ దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు చేసి భారీ సంఖ్యలో తరలివెళ్లారు.

## గుండెల్లో ధైర్యం... చేతిలో గులాబీ జెండా

### రజతోత్సవ సభకు బయలుదేరిన జల్ పల్లి బిఆర్ఎస్ నాయకులు




జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27):తెలంగాణ ప్రజలకు కేసిఆర్ గుండె ధైర్యం అని, గులాబీ జెండా చేతిలో పట్టుకోని బిఆర్ఎస్ రజతోత్సవ సభకు బయలు దేరిన జల్ పల్లి బిఆర్ఎస్ నాయకులు. వరంగల్ లో ఆదివారం కేసిఆర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు జల్ పల్లి బిఆర్ఎస్ యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజల అర్జున్, 19వ వార్డు మాజీ కౌన్సిలర్ పల్లపు శంకర్ ఆధ్వర్యంలో జల్ పల్లిలో బిఆర్ఎస్ జెండాను ఆవిష్కరించి, బిఆర్ఎస్ నాయకులు భారీ ఎత్తున బయలుదేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కేసిఆర్ వరంగల్ లో చేపట్టిన రజతోత్సవసభ దేశ రాజకీయ చరిత్రలో నిలుస్తుందని, కాంగ్రెస్ అరాచక పాలనను అంతమొందించేందుకు గులాబీ జెండాలను చేత పట్టుకోని రజతోత్సవ సభకు బయలుదేరామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలలో ఏ ఒక్క పథకం కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని, గతంలో కేసిఆర్ ప్రభుత్వం అనేక పథకాలు ప్రజలకు అందించి ప్రజల గుండెల్లో నిలిచారని అన్నారు. కెసిఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలు గుర్తించుకున్నారని, తెలంగాణలో మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని దీమ వ్యక్తం చేశారు. రజతోత్సవ సభకు బయలుదేరిన వారిలో జల్ పల్లి బిఆర్ఎస్ కోఆప్షన్ సభ్యులు సూర్ రెడ్డి కృష్ణారెడ్డి, నవపేట్ ఆంజనేయులు, గుండు నర్సింగ్, మారుతి, సిద్ధార్థ, బాబు నాయక్, భాస శంకర్, సూర్ రెడ్డి సత్తిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## కొత్తబ్రాహ్మణపల్లిలో ఎగరని బిఆర్ఎస్ జెండా



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 27): భారత రాష్ట్రసమితి 25వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తెలంగాణ వ్యాప్తంగా ఆ పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకుంటుండగా మాడ్గుల మండలం కొత్త బ్రాహ్మణపల్లిలో మాత్రం బిఆర్ఎస్ జెండా ఎగురవేసేవారు లేక బోసిపోయి కనిపించింది. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలతో ఈ గ్రామంలోని బిఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ వైపు చూస్తున్నారా లేక జెండావిష్కరణ చేయడానికి సమయం కుదురలేదో కాని అన్ని గ్రామాలలో బిఆర్ఎస్ జెండాలు రెపరెపలాడగా కొత్త బ్రాహ్మణపల్లిలో ఆ పార్టీ జెండా ఎగురకపోవడం పట్ల స్థానికంగా చర్చకు దారితీసింది.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభకు భారిగా గులాబి సైనికులు



మణికొండ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27)ః బిఆర్ఎస్ పార్టీ 25వ రజతోత్సవ వేడుకలు వరంగల్‌లోని ఎల్కతుర్తిలో నిర్వహిస్తుండడంతో మణికొండ మున్సిపల్‌లోని బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ ఆద్వర్యంలో పలువురు నాయకులు, స్థానికులతో కలిసి పుప్పాలగూడ, నెక్నాంపూర్, ఆంధ్రాబ్యాంక్ కూడలి, శివాజి నగర్ తదితర కాలనీలో గులాబి జెండా ఎగురవేసి చలో వరంగల్ అంటూ కార్లు, బస్సులలో సభకు బయలు దేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ తెలంగాణకు చేసిన అభివృద్ధి గురించి, కాంగ్రెస్‌ప్రజలకు చేసిన మోసం గురించి ప్రజలకు తెలిసిపోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## మధుర జ్ఞాపకాలను నెమరేసుకొని ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మహేశ్వరం,మేజర్‌న్యూస్( ఏప్రిల్ 27): మహేశ్వరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో 2004-2005 పదోవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. 20 సంవత్సరాల తర్వాత తాము చదువుకున్న సన్‌లైట్ ఫాంహౌజ్‌లో మళ్లీ కలుసుకోవడంతో అలనాటి మధుర జ్ఞాపకాలు, చిలిపి చేష్టలను మరోమారు నెమరువేసుకుని సంతోషంగా గడిపారు. ఉపాధ్యాయులు పట్టాబి రామారావు, రాందాస్,భాస్కర్,సంపత్ కుమార్,సుభద్ర దేవి,జ్యోతి తదితరులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు తమ అనుభవాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అనిల్ , మేకల శ్రీనివాస్, డి గణేష్, వేణు, కపిల్, వినోదు, మిద్దె వెంకటేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి సహకార సంఘంలో వరిధాన్యం కోనుగోలు

కందుకూరు,మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 26): కందుకూరు ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు చేయనున్నట్లు సంఘం కార్యదర్శి నిమ్మ యాదగిరి రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా సహకార సంఘం అధకారి ఆదేశాల మేరకు సోమవారం సహకార సఘం ఆవరణలో ఉదయం 10:30 గంటలకు సొసైటి చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, వైస్ చైర్మన్ గోపిరెడ్డి విజేందర్‌రెడ్డి, సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అంగన్వాడి గుడ్లు పౌష్టికాహారం అందిస్తున్నాయా లేక లబ్ధిదారులకు డబ్బులు ఇస్తున్నాయా...

**చౌడాపూర్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27):** చౌడాపూర్ మండల కేంద్రంలో గర్భిణిలకు, బాలింతలకు,చిన్నారులకు అందాల్సిన అంగన్వాడీ గుడ్లు కిరాణా షాప్ లో దర్శనమిచ్చిన సంఘటన చౌడాపూర్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది.ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణిలకు,బాలింతలకు,చిన్నారులకు పౌష్టికా హారం అందించే ప్రక్రియలో భాగంగా కోడిగుడ్లను సరఫరా చేస్తూ అంగన్వాడి టీచర్లు, అంగన్వాడి సూపర్వైజర్లు,అధికారులు గుడ్ల గుడ్ల ద్వారా వారి ఆరోగ్యానికి సమకూర్చాల్సిన పౌష్టికాహారం,పోషక విలువలు అందుతాయని వివరించడం లేదా, అంగన్వాడీ టీచర్లు,అధికారులు వివరిం చనట్లయితేనే బహిరంగ మార్కెట్లలో కిరాణా షాపుల్లో అమ్మకానికి దర్శనమిస్తు కిరాణా షాపు యజమానులకు డబ్బులు సమకూ రుస్తున్నారని ప్రజలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అంతేకాకుండా అంగన్వాడి కోడి గుడ్లు లబ్ధిదారులకు సక్రమంగా అందడం లేదనే విమర్శలు తరుచూ వస్తున్న, అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేసే గుడ్లపై స్టాంపు వేసి సరఫరా చేసిన బహిరంగ మార్కెట్లో గుడ్లు అమ్ముతున్నారంటే అధికారుల నిర్లక్ష్యం కంటికి కనిపించినట్లుగా కనిపిస్తుందని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పై అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకొని లబ్ధిదారులకు సకాలంలో అంగన్వాడీ గుడ్లు అందించి పేద ప్రజల ఆరోగ్యా సంక్షేమానికి కట్టుబడతారని పేద ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





## రజతోత్సవ సభకు తరలివెళ్లిన ఘట్‌కేసర్ బిఆర్ఎస్ శ్రేణులు

**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఏప్రిల్, 27):** బిఆర్ఎస్ శ్రేణులు వరంగల్ లోని ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు తరలివెళ్లారు. ఆదివారం ఉదయమే నాయకులు తమ తమ గ్రామాలు, వార్డుల్లో బీఆర్ఎస్ పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కేంద్రంలో మాజీ ఎంపీపీ-మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్, చౌదరిగూడ లో మాజీ వార్డు సభ్యులు మంద స్వామి దాసు, పులికంటి రాజశేఖర్ రెడ్డి, వెంకటాపూర్ లో గ్రామ శాఖ అధ్యక్షుడు కందుల నవీన్ కుమార్ ముదిరాజ్, అవుశాపూర్ లో పన్నాల కొండల్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారి ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు ఘట్‌కేసర్ కు చేరుకొని అక్కడి నుంచి ఎల్కతుర్తి సభకు తరలివెళ్లారు.ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ ను మట్టి కరిపించి బిఆర్ఎస్ కు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఈ సందర్భంగా అన్నారు.

# బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించిన మాజీ మంత్రివర్యులు మల్లారెడ్డి......

### భారీ కాన్వాయ్ తో ఎల్కతుర్తి సభ కు బయలుదేరిన ఎమ్మెల్యే మల్లారెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులు....

**శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27)** బీఆర్ఎస్ 25 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం తూముకుంట మున్సిపాలిటీలో మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లా రెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి గులాబి జెండాను ఆవిష్కరించారు. అనంతరం శామీర్ పేట మండలం అలియా బాద్ చౌరస్తాలో చలో ఎల్కతుర్తి సభకు బయలుదేరుతున్న వాహనాలకు జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమం తూముకుంట మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కారంగుల రాజేశ్వరరావు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నాలిక యాదగిరి, పన్నాల వీరారెడ్డి,నోముల శ్రీనివాస్ రెడ్డి, సరసం మోహన్ రెడ్డి, జి మల్లేష్ గౌడ్, వంగా వెంకట రెడ్డి, పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


గులాబీ జెండా ఎగరవేస్తున్న మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి

## మాన్ కీ బాత్ కార్యక్రమానికి వీక్షించిన బిజెపి నాయకులు

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27)**



కుల్కచర్ల మండల పరిధిలోని చాపలగూడెంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రతి నెల చివరి ఆదివారం రోజున నిర్వహించే మాన్ కీ బాత్ కార్యక్రమాన్ని బిజెపి మండల అధ్యక్షుడు గుడల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వీక్షించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ నెంబర్ కాటన్ పల్లి అంజిలయ్య, దిశా కమిటీ నెంబర్ జానకిరామ్, బిజెపి సీనియర్ నాయకులు చంద్రలింగం, వికారాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు గాదే మైపాల్, బిజెపి సీనియర్ నాయకులు బోయిని భీమయ్య, బిజెపి సీనియర్ నాయకులు నీరటి కర్ణయ్య, ఎస్టీ మోర్చా అధ్యక్షులు మహేష్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు మహేష్, మండల ఉపాధ్యక్షులు వెంకటేష్, పొమల నరేష్, కాటన్ పల్లి ప్రవీణ్, కొండ ఆంజనేయులు, కుమ్మరి గోపాల్, శివ, వీరాపురం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభకు భారీగా కదిలిన గులాబి దళం.....

**మేడిపల్లి ,మేజర్ న్యూస్( ఏప్రిల్ 27):** వరంగల్ ఎల్కతుర్తిలో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు పీర్జాదిగూడ నగర మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు బారీగా తరలి వెళ్ళారు.బుద్ధానగర్ లో బీఆర్ఎస్ పార్టీ జెండా కార్యక్రమానికి ముఖ్య అతిదిగా నగర మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి హాజరైయ్యారు, నగర యూత్ అధ్యక్షుడు పైళ్ల ప్రభాకర్ రెడ్డి జెండా ఎగురవేశారు.ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మార్పు రావాలని కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన ప్రజలు సంవత్సరం తిరగక ముందే తీవ్ర వ్యతిరేకత మొదలైందని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.పది సంవత్సరాల కాలంలో కేసీఆర్ పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని తెలిపారు.రజతోత్సవ సభతో కాంగ్రెస్ పార్టీలో గుబులు మొదలైందని ప్రజలు మంచి రోజులు మరలా వస్తాయని అన్నారు.రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ క్యాడర్ చెక్కు చెదరకుండా బలంగా ఉందని పార్టీ కోసం పనిచేసే వారికి రాబోయో కాలం మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు జగన్నాథం,మనోరంజన్ రెడ్డి,పి.నర్సింహారెడ్డి,జి.నర్సిరెడ్డి,శంకరయ్య,పెద్దిరెడ్డి ,మల్లారెడ్డి,ఏ.సంతోష్ రెడ్డి,మల్లారెడ్డి,రంజిత్, రాజశేఖర్,బొట్టు రమేష్,సతీష్,కిశోర్,శ్రీకాంత్,సాయి కిరణ్,దుర్గ,అంజి, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం

**కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27):**





రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం చెందిన సంఘటన ఆదివారం కొడంగల్ మండలంలోని ఐనన్ పల్లి గేటు సమీపంలో జరిగింది. కొడంగల్ ఎస్సై జీవి. సత్యనారాయణ తెలిపిన వివరాల మేరకు... హైదరాబాద్ లోని కూకట్ పల్లికి చెందిన రామారావు (51), పెద్దెముల్ మండలం మంబాపూర్ గ్రామానికి చెందిన శ్రీలత (42), ఆమె కూతురు శృతి ముగ్గురు కలిసి కర్ణాటక రాష్ట్రం గానుగాపూర్ లోని దత్తాత్రేయ స్వామి దర్శనం కోసం కారులో బయలుదేరారు. దైవ దర్శనం





అనంతరం తిరుగు ప్రయాణంలో హైద రాబాద్ కు వెళ్తుండగా కొడంగల్ మండలంలోని ఐనన్ పల్లి గేటు సమీపంలో టీఎస్ 08 యుహెచ్ 8215 నెంబర్ గల బొలెరో వాహనం ఢీ కొట్టింది. ఈ సంఘటనలో శ్రీలత అక్కడికక్కడే మృతి చెందగా తీవ్ర గాయాలైన రామారావు, శృతిని కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జీవి.సత్యనారాయణ తెలిపారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్ రావు


చలివేంద్రం ప్రారంభిస్తున్న ప్రహ్లాద్ రావు

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27)** ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్ రావు అన్నారు. ఆదివారం కుల్కచర్ల మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామంలో బీజేపీ నాయకులు గాదె రాములు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్నీ ప్రారంభించి ఆయన మాట్లాడారు... వేసవికాలంలో ప్రజలకు త్రాగేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్, బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కాటన్ పల్లి అంజిలయ్య , బీజేపీ నాయకులు దిశ కమిటీ మెంబర్ జానకి రామ్ చౌహన్, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్, బీజేపీ నాయకులు చంద్రలింగం, బోయిని భీమయ్య, ఓబీసీ మోర్చా అధ్యక్షులు చాలివేంద్రం మహేష్, గిరిజన మోర్చా అధ్యక్షులు మహేష్ నాయక్, ఉపాధ్యక్షులు పెర్మల వెంకటేష్, ప్రభు, గాదె మల్లేష్, పోమాల నరేష్, సంగయ్య, అంజిలయ్య, కొండా అంజి, శివ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ రజతోత్సవ సభకు తరలిన బిఆర్ఎస్ శ్రేణులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 27): వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఆదివారం నిర్వహించిన భారత రాష్ట్రసమితి ఆవిర్భావ రజతోత్సవ సభకు మాడ్గుల మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలు, తాండాల నుండి బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్ళారు. ఈ సందర్భంగా మండలంలోని 16 పూర్వపు గ్రామపంచాయతిలకు గాను ఒక్కో జి.పికి ఒక బస్సు చొప్పున ఏర్పాటుచేయగా మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ అంబల్ల జంగయ్యగౌడ్, చంద్రాయన్‌పల్లి మాజీ సర్పంచ్ కసిరెడ్డి యాదిరెడ్డి, సింగిల్‌విండో ఛైర్మన్ సూధిని తిరుమల్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ఎమ్మె శివరాజ్, పబ్బు శ్రీనివాస్‌గౌడ్, కుమార్, అదేవిధంగా ఆర్కపల్లిలో మాజీ ఎంపిపి జర్పుల జైపాల్‌నాయక్, సింగిల్‌విండో డైరెక్టర్ కల్లు రాజవర్ధన్‌రెడ్డిల ఆధ్వర్యంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు వరంగల్ సభకు తరలివెళ్ళారు. అదేవిధంగా గిరికొత్తపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ ఆదిమల్ల పద్మశ్రీనివాస్, మాజీ ఎంపిటిసి బండారురరితబ్రహ్మంగౌడ్‌ల ఆధ్వర్యంలో వరంగల్ బహిరంగసభకు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్ళారు. కొల్కులపల్లిలో బిఆర్ఎస్ సీనియర్ నేత భట్టు ధర్మారెడ్డి ఆ పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం మాజీ సర్పంచ్ జంగయ్య, నాయకులు సుధీర్‌గౌడ్, మజీద్, గడల యాదయ్య, పోచయ్య, చంద్రయ్య, బొడ్డు సంతోష్, పోలె మహేష్, పడాల శివ, జగన్, మల్లేష్, గండయ్య, మట్ట పాండు, శేఖర్ లింగయ్య తదితరులు వరంగల్ సభకు తరలివెళ్ళారు. అంతకుముందు మండలంలోని వివిధ గ్రామాలలో బిఆర్ఎస్ జెండాలు ఎగురవేసి కేసీఆర్‌కు, తెలంగాణకు అనుకూలంగా నినాదాలు చేశారు.



# కడ్తాల్ నుండి వరంగల్ రజతోత్సవానికి భారీగా తరలిన బిఆర్ఎస్ శ్రేణులు

★మాజీ ఎమ్మెల్యే, మాజీ జడ్‌పిటిసి, మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో వరంగల్ తరలిన శ్రేణులు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 27): వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఆదివారం నిర్వహించిన భారత రాష్ట్రసమితి ఆవిర్భావ రజతోత్సవ సభకు కడ్తాల్ మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలు, తాండాల నుండి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళలు, రైతులు పెద్ద సంఖ్యలో తరలివెళ్ళారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్, మాజీ జడ్‌పిటిసి జర్పుల దశరథ్‌నాయక్, మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, బిఆర్ఎస్ మండలాధ్యక్షులు పరమేష్‌ల అధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలు, తాండాల నుండి పెద్ద సంఖ్యలో మండల కేంద్రానికి చేరుకున్న పార్టీ శ్రేణులు, రైతులు, మహిళలు స్థానిక జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించి బిఆర్ఎస్‌కు, కేసీఆర్‌కు, కేటిఆర్‌కు అనుకూలంగా నినాదాలు చేశారు. అనంతరం ప్రత్యేకంగా స మకూర్చుకున్న వాహనాలలో వరంగల్ బహిరంగసభకు తరలివెళ్ళారు. తరలినవారిలో బిఆర్ఎస్ మండ లాధ్యక్షులు కంబాల పరమేష్, వైస్ ఎంపిపి ఆనంద్, మాజీ ఉపసర్పంచ్ కడారి రామకృష్ణ , మైసిగండి మాజీ సర్పంచ్ తులసిరామ్ నాయక్, వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిలలు తదితరులు ఉన్నారు

# రోడ్లపై తిరుగుతున్న యువకులకు పోలీసులు కౌన్సిలింగ్‌రాచకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆపరేషన్ చభుత్రా

బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 27) : రాచకొండ కమిషనరేట్ ఆదేశానుసారంగా మిర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆపరేషన్ చభుత్రా అనే ప్రోగ్రాం నిర్వహించారు. మిర్పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు ప్రదేశాలలోని యువకులు విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నా యువకులను అదుపులోకి తీసుకొని వాళ్లందరికీ కౌన్సిలింగ్లో ఇన్స్పెక్టర్ నాగరాజు వివరించారు. నందనవనం, ఆర్ ఎన్ రెడ్డి నగర్, భూపేష్ గుప్తా నగర్, టి కేఆర్ కాలేజీ రోడ్డు ప్రాంతాలలో రోడ్లపై బైకులపై రాత్రిపూట ఒంటిగంట నుండి మూడు గంటల సమయాలలో అకారణంగా అనవసరంగా రోడ్లపై తిరుగుతున్న 113 మంది యువకులను అదుపులోకి తీసుకొని వారందరికీ ఘాటుగా కౌన్సెలింగ్ ఇచ్చారు. ఇందులో భాగంగా వారికి రాత్రి సమయంలో అకారణంగా అనవసరంగా తిరిగితే కలిగే నష్టాలు రోడ్డు ప్రమాదాలు యువకుల బర్డ్డే పార్టీల పేరుతో రోడ్లపైకి వచ్చి కాలనీవాసులకు ఇబ్బంది కలిగిస్తూ ప్రమాదాలకు గురి కావడం గురించి ప్రత్యేక కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. బాక్స్ క్రికెట్ గ్రౌండ్స్ వద్ద కూడా యువకులు రాత్రి పూట క్రికెట్ ఆడుతూ కాలనీవాసులకు ఇబ్బంది కలిగించవద్దని రాత్రి



సమయంలో అకారణంగా అనవసరంగా కాలనీ రోడ్లపై తిరిగితే సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలగజేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని యువకులందరికీ మిర్ పేట్ సిఐ నాగరాజుతెలిపారు.

# చలో వరంగల్ సిల్వర్ జూబ్లీ బహిరంగ సభకదిలింది బిఆర్ఎస్ నాయకులు, రామ్ రెడ్డి బలగం



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 27): చలో వరంగల్ సిల్వర్ జూబ్లీ భారీ బహిరంగ సభకు బయలుదేరిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు బడంగ్ పేట్ అధ్యక్షులు రామ్ రెడ్డి బలగం బయలుదేరారు. మనసును నియోజకవర్గం లోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 28 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఫ్లోర్ లీడర్ సూర్ణ గంటి అర్జున్, 24వ, 25వ డివిజన్ల మాజీ కార్పొరేటర్లు తో పాటు కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి బలం బలగంతో వరంగల్ భారీ బహిరంగ సభకు బయలుదేరారు. పలు డివిజన్లో బి ఆర్ ఏ జెండా ఆవిష్కరించి, భారత రాష్ట్ర సమితి దండు సిల్వర్ జూబ్లీ రజాతోత్సవం లో పాల్గొనడానికి బయలుదేరిన సైనికులకు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదగా పార్టీ కండువా కప్పి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొని వస్తానని చాటారు.

# పహల్గామ్ ఘటన బాధకరం

– వినయ్‌రెడ్డి, నరేందర్‌బాబులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 27): పహల్గామ్ ఘటన చాలా బాధకరమని ఆల్ కాలనీస్ ఫెడరేషన్ ఆఫ్ బీజేఎంసీ అధ్యక్షులు వినయ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేందర్‌బాబులు అన్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడులను ఖండిస్తూ మతాలకు అతీతంగా శాంతి ర్యాలీని నిర్వహించారు. సన్ సిటీలోని ఆర్మీ పబ్లిక్ స్కూల్ నుంచి బండ్లగూడ జాగీర్‌లోని ఫార్మాయిష్ హోటల్ వద్ద ఉన్న బీఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పహల్గామ్ దాడుల్లో గాయపడిన వారికి దేశమంతా అండగా ఉంటుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేపట్టబోయే ఏ చర్యకైనా తామంతా అండగా ఉంటామన్నారు. శాంతి, ఐక్యతకు మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ అడ్వైజర్ సుధాకర్, ఉపాధ్యక్షులు నదీమ్, ప్రమీల, వంశీ, రాధాకృష్ణ, వివిధ కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వరంగల్‌కు తరలివెళ్లిన బీఆర్ఎస్ నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 27): బీఆర్ఎస్ పార్టీ రాబోయే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయమని బీఆర్ఎస్ పార్టీ వట్టినాగులపల్లి 2 వ వార్డు అధ్యక్షులు బక్కని సాయి అన్నారు. ఆదివారం వరంగల్ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు బీఆర్ఎస్ పాలనను కోరుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బ్యాగరి విష్ణువర్ధన్, డి.వెంకటేష్, పి.రాజు, డి.మహేందర్, డి.రాజు, బీ.రాగుల్, డి.విక్రమ్, పున్నయ్య పాల్గొన్నారు.

# రజతోత్సవ సభకు మహేశ్వరం బిఆర్ఎస్ శ్రేణులు





మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఏప్రిల్ 27): బిఆర్ఎస్ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎల్కతుర్తిలో నిర్వహించిన బిఆర్ఎస్ రజతోత్సవ సభకు మాహేశ్వరం మండల పార్టీ అధ్యక్షుడు అంగోత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో మండలం నుండి అన్ని గ్రామాల్లోపెద్ద సంఖ్యలో గులాబీ శ్రేణులు తరలివెళ్ళారు. మండంలోని గ్రామాల్లో బిఆర్ఎస్ జెండాను ఎగురవేశారు.

# పూర్ణహుతితో ముగిసిన బ్రహ్మోత్సవాలు

**అత్యంత వైభవంగా నాలుగు రోజుల పాటు స్వామి వారికి ప్రత్యేక సేవలు**

**ముగింపు బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డిలు**

**అందరి సహకారంతో బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసుకున్నాం...ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ**



ఆలయ చైర్మన్ దంపతులకు శ్రీ చక్రస్నానం చేపిస్తున్న పండితులు



బ్రహ్మోత్సవాల ముగింపులో పూర్ణహుతి కార్యక్రమం.

**కీసర, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27 ) :** భక్తుల కొంగుబంగారంగా కోరుకున్న కోరికలు తీర్చే స్వామిగా పాల్గొందిన చీర్యాల్ శ్రీలక్ష్మీనృసింహ్మ స్వామివారి బ్రహ్మోత్సవాలు ఆదివారంతో ముగిశాయి. నాలుగు రోజుల పాటు ఆలయంలో బ్రహ్మోత్సవాలు కనులపండుగలా సాగాయి. మొదటి రోజు విఘ్నేశ్వర పూజతో మొదలైన బ్రహ్మోత్సవాలు సుదర్శన పెరమాలికి చక్రస్నానం, మహా పూర్ణహుతితో ముగిశాయి. శ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి వారి సప్తదశ 17 వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారి శతగబభిషేకానికి మహా కుంభాన్ని పంచామృతాలు వివిధ రకాల జలాలతో స్వామివారికి శతఘటభిషేకం ఆలయ ఫౌండర్ - చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ చేతుల మీదుగా ఆలయ వేద పండితులకు అందజేశారు.



స్వామివారి సేవల్లో ఎమ్మెల్సీ పట్నం మహేందర్రెడ్డి

**స్వామివారి సేవల్లో పలువురు ప్రముఖులు...**

నాలుగు రోజుల పాటు వైభవంగా జరిగిన ఆలయ బ్రహ్మోత్సవాల ముగింపు వేడుకల్లో స్వామి వారిని ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుదీర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభల అధ్యక్షులు బెలిదె రమేశ్ గుప్తా లు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అతిధులకు ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ, దర్మకర్త శ్రీహరిలు పండితుల వేదపండితులు మంత్రోచ్ఛరణాల మధ్య స్వామివారి ఆశీర్వాచనం చేసి ఆలయ జ్ఞాపికను అందజేశారు. అందరి సహకారంతో బ్రహ్మోత్సవాల విజయవంతం చేసుకున్నాం... ఆలయ చెర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ నాలుగు రోజులు జరిగిన శ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి ఆలయ సప్తదశ బ్రహ్మోత్సవాలు అందరి సహకారంతో విజయవంతం చేసుకున్నామని ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ అన్నారు. ఆలయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు నిత్యం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా కేర్ హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరం, సోలిస్ హాస్పిటల్ వారిచే ఉచిత మజ్జిగ పంపిణీ చేశామన్నారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన ప్రతి భక్తుడికి ఎలాంటి అంతార్యం కలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పించగలిగామని తెలిపారు. ప్రధానంగా బ్రహ్మోత్సవాలకు విజయవంతం అయ్యేందుకు సహకరించిన పారిశుధ్య కార్మికులకు, సోలిస్ హాస్పిటల్ వారికి,కేర్ హాస్పిటల్ వారికి, పోలీస్ సిబ్బందికి, ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, పారిశుద్ధ కార్మికులకు, దాతలకు ఆలయ చైర్మన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీ వ్యక్తి మృతి

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27)**

ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన కుల్కచర్ల మండల పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కామునిపల్లి గ్రామానికి చెందిన కృష్ణయ్య, గోవింద్, నరసింహులు తిరుమలగిరి నుండి కామునిపల్లి గ్రామానికి వెళ్తున్న క్రమంలో కాలమ్మ దేవాలయ సమీపంలో మోత్కూరు గ్రామానికి చెందిన మరో వ్యక్తి నంచర్ల వైపు వెళ్తున్న సందర్భంలో ఎదురెదురుగా వచ్చి ఢీకొన్నాయి. ఇందులో తీవ్రంగా గాయపడిన వారిని ఆసుపత్రికి తరలిస్తుండగా కృష్ణయ్య(42) అనే వ్యక్తి మృతిచెందాడు. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రజతోత్సవ సభకు తరలి వెళ్లిన కార్యకర్తలు....



**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్(ఏప్రిల్ 27):** బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ బహిరంగ సభకు తాండూరు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సిరిగిరి పెట్ వీరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని 33 గ్రామ పంచాయతీల నుండి భారీ ఎత్తున 30 బస్సులలో టిఆర్ఎస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. ముందుగా ఆయా గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించి బస్సులలో గ్రామ గ్రామాల నుండి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తాండూరు మండల కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని బయలుదేరి వెళ్లారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వెళ్లిన పెద్దేముల్ మండల నాయకులు



**పెద్దేముల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27):** అదివారం వరంగల్ జిల్లాల్లో జరుగు బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పెద్దేముల్ మండలంలోని మంబాపూర్, పెద్దేముల్, మన్సాన్పల్లి, నాగులపల్లి, గాజీపూర్, తట్టే పల్లి, అడ్కిచెర్లతో పాటు పలు గ్రామాల నుండి బీఆర్ఎస్ నాయకులు బస్సులు, వహనాల్లో భయలుదేరారు. ముందుగా గ్రామాలల్లో బీఆర్ఎస్ జెండా కార్యక్రమాలను నిర్వహించి, చలో వరంగల్ సభకు భయలు దేరారు.



## తాండూరులో ఉనికిని కోల్పోయిన బిఆర్ఎస్ పార్టీ...

**తాండూరు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27):**

**-బిఆర్ఎస్ పార్టీ సభకు జనం కరువు**

**-సభకు ఖాళీ బస్ లు వెళ్లాయి**

**-మార్కెట్ కమిటీచెర్మన్ బాల్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ అభిబ్ లాల వెల్లడి**

బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లాలో ఆదివారం నాడు నిర్వహించిన సభకు తాండూరు నియోజకవర్గం నుంచి జనం పూర్తిగా కరువైనరాని తాండూరు మార్కెట్ కమిటీ చెర్మన్ బాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ అభిబ్ లాల పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం రాత్రి వారు ఒక ప్రకటన విడుదల చేశారు. బిఆర్ఎస్ పార్టీ పూర్తిగా ఉనికిని కోల్పోవడం జరిగింది అని అన్నారు. గ్రామాలకు బస్ లు ఏర్పాటు చేసిన ఎవరు వాటిలో ఎక్కలేరు అని,చాలా బస్ లు ఖాళీగానే వెళ్లాయి అని తెలిపారు. సభకు వెళ్లిన వారికి ఒక్కొక్కరికి ఐదు వందల రూపాయలు,మద్యం పంపిణీ చేశారు అని వారు చెప్పారు. మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి చెప్పే గారడీ మాటలు ఎవరు నమ్మరు అని అన్నారు. సభకు వెళ్ళలేరు అంటే ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పై ప్రజలకు ఎంతో విశ్వాసం ఉందో తెలుస్తుంది అని బాల్ రెడ్డి, అభిబ్ లాల పేర్కొన్నారు.

## చైన్ స్నాచర్ అరెస్టు.. రిమాండ్

**కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27):**

చైన్ స్నాచర్ ను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. కొడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డి, ఎస్సై జీవి.సత్యనారాయణ తెలిపిన వివరాల మేరకు... ఈనెల 25న కొడంగల్ ఆర్టీసీ బస్టాండ్ లో కొడంగల్ మండలంలోని టేకుల్ కోడ్ గ్రామానికి చెందిన రాములమ్మ, దౌల్తాబాద్ మండలంలోని చంద్రకల్ గ్రామానికి చెందిన నారాయణమ్మ బస్సు ఎక్కుతుండగా పరిగి లోని తుంకుల్ గడ్డ కు చెందిన కావలి అనంతమ్మ ఇద్దరి మహిళల మెడల్లో నుంచి బంగారు గొలుసులను అపహరించింది. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు ఆదివారం కొడంగల్ బస్టాండ్ లో కావలి అనంతమ్మ పట్టుబడింది. పోలీస్ స్టేషన్ కు తరలించి విచారించగా ఒప్పుకోవడంతో పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఎస్సై జీవి.సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది చాక చక్యంగా వ్యవహరించి కేసును ఛేదించడంతో సీఐ శ్రీధర్ రెడ్డి అభినందించారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం లాంటిది

## – షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



కొత్తూర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 27): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఆరోగ్యపరిరక్షణకు అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగసంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కోట్ల రూపాయల నిధులను నిరుపేదల వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరుచేస్తున్నట్లు ఆయన వివరించారు. కొత్తూర్ మండలం మక్తగూడ గ్రామానికి చెందిన కాట్న రమేష్ కు రాష్ట్ర ప్రభుత్వం మంజూరుచేసిన 60వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఆదివారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బాధితుడికి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరం లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి పల్లి మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్, గూడూరు మాజీ ఉపసర్పంచ్ దయాకర్ గుప్తా, నాయకులు వడే శేఖర్, దర్శన్ , బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాలకు రాజ్యాగ ఫలాలు అంబేద్కర్ పుణ్యమే

- మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి
- ఎస్టీ ఇంట్లో సన్నబియ్యం విందుభోజనం
- నేదునూరులో జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమంలో కేఎల్ఆర్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 27): బాబా సాహెబ్ బీఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ం వల్లనే అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పారీ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కందుకూరు మండలం నేదునూరు, మాన్యగూడలో ఇంటింటికి కరపత్రాలు పంచి అవగాహన కల్పించారు. అనంతరం గిరిజన ఇంట్లో సన్నబియ్యంతో విందు భోజనం చేశారు. ఈసందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 200 యూనీట్ల ఉచిత విద్యుత్, రైతు ఋణ మాఫీ, ఐదు వందలు గ్యాస్ సిలిండర్ సహ కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికే దక్కిందన్నారు. గత ప్రభుత్వంలో 10 ఏళ్లలో రేషన్ కార్డులు, ఇళ్ల కోసం ప్రజలు ఎదురు చూశారని ఆయన గుర్తు చేశారు. భారత రాజ్యాంగం ప్రకారమే రిజర్వేన్లు వచ్చి సర్పంచ్‌లు,ఎంపీటీసీలు, జడ్పీటీసీలుగా ప్రజాప్రతినిధులుగా బడుగు, బలహీన వర్గాల వారు ఎన్నిక కావడం జరుగుతుందని పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలను ప్రజలకు తెలియ జేయాలని మనువాద సిద్దాంతాన్ని అమలు చేసేందుకు కేంద్ర సర్కార్ చేస్తున్న తిప్పి కొట్టాలని కి చ్చెన్న పిలుపునిచ్చారు. సమసమాజ నిర్మాణం జరిగినప్పుడే బీద,ధనిక, కుల మత వర్ణ వివక్ష పోతుందన్నారు. కులగణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్



కల్పిస్తూ, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత చేసి సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ సామాజిక న్యాయం చేసిందని కిచ్చెన్న అన్నారు. బాపూజీ, అంబేద్కర్, రాజ్యాంగం గురించి ప్రజలందరికి తెలియచేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు దేప భాస్కర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీలు ఏనుగు జంగారెడ్డి, బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్,మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, మండల కోఆర్గినేటర్ ఎండి అప్జల్‌బేగ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కంబాలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రశాంత్, సురేందర్, యుగేందర్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాణ ప్రతాప్‌రెడ్డి, జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, నాయకులు అందుగుల సత్యనారాయణ, సరికొండ పాండు, మూల హన్మంత్‌రెడ్డి, డిల్లీ శ్రీధర్, నర్సింహ,వరికుప్పల బాబు, ఇంద్రకంటి రాకేష్ గౌడ్, సయ్యద్ అజీజ్, బుక్క ప్రశాంతి పాండురంగారెడ్డి, జగదీష్, గాదే కుమార్, శేఖర్, సోలీపేట అమరేందర్‌రెడ్డి,యూత్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సౌడపు వెంకటేష్ గౌడ్, కత్తుల వెంకటేష్,జగన్, నరేష్, యాదగిరి, మల్లేష్, బాలయ్య, జగన్,సంజీవ, ప్రవీణ్‌రెడ్డి యాదరెడ్డి, మాదవరెడ్డి, మహేష్, పాండు, పర్వేజ్, మున్వార్, సోహైల్, శ్రీకాంత్,టిల్లు, భాస్కర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభకు బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు

## బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించిన సబితా రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 27):మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో లెనిన్ నగర్ బి ఆర్ ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి. భారత రాష్ట్ర సమితి పార్టీ 25వ వార్షికోత్సవ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె వరంగల్లో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రజిత ఉత్సవ బహిరంగ సభలో పాల్గొనడానికి బయలుదేరి వెళ్లారు. మహేశ్వరం నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో ప్రజలు వరంగల్ కు చేరుకున్నట్లు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ అధ్యక్షుడు కామేష్ రెడ్డి, పార్టీ కుటుంబ సభ్యులు, దిప్ లాల్ చౌహన్, భూపాల్ రెడ్డి, బోక్క రాజేందర్ రెడ్డి, మోహన్ నాయక్, కార్యకర్తలు నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 27): మెరుగైన వైద్యకోసం అవసరమైన ఆర్థిక సహాయం పొందడానికి అందించే సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. మండలంలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన పాలమూరి అనుసూయ మోకాలు చిప్పల శస్త్ర చికిత్స చేయించుకోగా ఆర్థిక సహయం కోసం మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్‌ను సంప్రదించగా నియోజకవర్గం పార్టీ కారాలయంలోద్వారా దరఖాస్తు చేసుకోగా సీఎం సహయ నిధినుండి రూ. 56 వేల రూపాయలు మంజూరి అయ్యాయి. అట్టి చెక్కును ఆదివారం శ్రీరాములు యాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్‌రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కన్వీనర్ ఎల్మటి దేవేందర్‌రెడ్డిలతో కలిసి లబ్దిదారులకు అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వం అందించే సీఎం సహయ నిధిని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# పోచమ్మ గుడిలో అన్నదాన కార్యక్రమం...



మణికొండ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27): ఆదివారం అమావాస్య సందర్భంగా మణికొండ మున్సిపల్‌లోని పోచమ్మ తల్లి దేవాలయంలోని ఏర్పుల శ్రీకాంత్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా అన్నదానం మహాదానం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌నాయకులు దూళిపాళ సితారాం, బొమ్మి ఉపేందర్‌రెడ్డి, శ్రీకాంత్, కుంభగళ్ల ధన్‌రాజ్, అందె లక్ష్మణ్‌రావు, కల్వ రమేష్‌షేకర్ తో పాటు నాయకులు, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో సంక్షేమ పథకాలతో కొత్త చరిత్ర

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్, 27):**

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా తూంకుంట మున్సిపాలిటీలోని మొగుల్ల వెంకట్ రెడ్డి గార్డెన్‌లో విస్తృత స్థాయి కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించబడింది. ఈ సమావేశం టీపీసీసీ ఉపాధ్యక్షుడు, నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగింది.



పిసిసి కో-ఆర్డినేటర్లు పారిజాత రెడ్డి, భాస్కర్, జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, సీనియర్ నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ: "ప్రతి పేద ఇంట్లో వెలుగులు నింపడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యం! కాంగ్రెస్ ప్రభుత్వ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, వంటగ్యాస్ సబ్సిడీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతుల రుణమాఫీ, రైతు బంధు పథకం, గృహలక్ష్మీ, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలు అమలు అవుతున్నాయి. ఈ పథకాలు సమాజంలోని ప్రతి వర్గానికి తోడ్పాటునివ్వడం, వారి జీవితాల్లో వెలుగులు నింపడం కోసం కొనసాగుతున్నాయి." అలాగే, రైతుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన చర్యలను వివరించారు. "రైతులకు ఉచిత సాగు పథకాలు, పంటలపై కనీస గడువు ధరలు, రైతుల రుణమాఫీ ద్వారా దాదాపు 30 లక్షల మంది రైతులకు ఆదాయం అందిస్తున్నాం. దీని ద్వారా మన రాష్ట్రంలో వ్యవసాయ రంగం పునరుజ్జీవించడమే కాక, ఆర్థిక స్థితి కూడా మెరుగుపడింది."ఈ సమావేశంలో మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్, ఏ..బీ బ్లాక్ అధ్యక్షులు, మండల, మున్సిపల్, కార్పొరేషన్ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభకు తరలిన గులాబీ దళం..



**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27)**

నేడు వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు కుల్కచర్ల మండలం బిఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఉదయం నుండే ఆయా గ్రామాలలో పార్టీ జెండాను ఆవిష్కరించి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బస్సులలో భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... రాబోయే ఎన్నికలలో అధికారంలోకి రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమే ధీమా వ్యక్తం చేశారు.

## కేశవరం గ్రామంలో కొవ్వొత్తుల ర్యాలీ.....

**శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27)**



జమ్ము కాశ్మీర్ లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ మూడు చింతలపల్లి మండలం కేశవరం గ్రామస్తులు కొవ్వొత్తులతో ఐక్యత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ..... ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వ్యక్తులకు నివాళులు అర్పించి, మతం పేరుతో మారణ హోమం చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉదుతల బలరాం గౌడ్, తప్పెట్ల రాములు గౌడ్, బొమ్మలపల్లి చిత్తారి యాదవ్, కొంపల్లి భూమేష్ గౌడ్, ఉదుతల సంజీవ గౌడ్, ఇంద్రసేనారెడ్డి, ప్రదీప్,సురేష్, శ్రీశైలం యాదవ్, కొంపల్లి మల్లేష్, వీరస్వామి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు చింతల పల్లి లో ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27)బీ**



భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) 25వ ఆవిర్భావ దినోత్సవాన్ని పున్కస్కరించుకొని ఆదివారం మూడు చింతల పల్లి మండల కేంద్రం లో తాజా మాజీ సర్పంచ్ జాం రవి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరించి, ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాసుల బాలరాజ్,మాజీ ఉప సర్పంచ్ మురళి గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు యాదగిరి,నాయకులు సాగర్, సదాశివరెడ్డి,చెక్కల నరసింహులు,పాల రాములు గౌడ్, భూపాల్ రెడ్డి, దేశం సురేష్ గౌడ్, శ్రీశైలం నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## జై భీమ్ జై బాపూజీ జై సంవిధన్ యాత్ర.....

### పార్టీ మండల అధ్యక్షులు నర్సింగ్ నాయక్



**కోటపల్లి ,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27):**



ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్ అన్నారు. శుక్రవారం కోటపల్లి మండలంలోని బార్వ ద్ తండా, భార్వద్, మద్దుల తండా, కొత్తపల్లి గ్రామాలలో జై భీమ్ జై బాపూజీ జై సంవిధన్ యాత్రను కొనసాగిస్తూ... పథకాలను గడపగడపకు అందించేందుకు గ్రామాలలో పాదయాత్ర చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రైతు రుణమాఫీ, రూ.500 గ్యాస్ సిలిండర్ సహా కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇందిరమ్మ ఇల్లు అందిస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కిందన్నారు. గత ప్రభుత్వంలో 10 ఏళ్లు రేషన్ కార్డులు, ఇళ్ల కోసం ఎదురు చూశారని ఆయన గుర్తు చేశారు. సమ సమాజ నిర్మాణం జరిగినప్పుడే బీద, ధనిక, కుల, మత, వర్గ వివక్ష తేడా పోతుందన్నారు. కుల గణన చేసి బీసీలకు 42 శాతం, ఎస్సీ వర్గాలకు చట్టబద్ధత చేసి సీఎం రేవంత్ రెడ్డి సర్కారు సామాజిక న్యాయం చేసిందన్నారు. బాపూజీ అంబేద్కర్ రాజ్యాంగం గురించి అందరికీ తెలియజేయాలని కాంగ్రెస్ శ్రేణులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ జిల్లా అధ్యక్షులు అయూబ్ అన్సారీ, టిపిసిసి కార్యదర్శి వాహిద్, ఎంపిటిసి నరసింహారెడ్డి, ఎన్నారం నరసింహారెడ్డి, మాజీ సర్పంచులు ప్రభాకర్ రెడ్డి, మల్లేశం, రాంచంద్ర రెడ్డి,, అనంత్రం గౌడ్, ఏసు, శశి కుమార్, నరసింహులు, రాము నాయక్, అక్బర్, రమేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు ఉన్నారు.

## వరంగల్ సభకు భారీగా తరలిన జనం

### మండల పార్టీ అధ్యక్షులు అనిల్



**కోటపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27):**

వరంగల్ లోని ఎల్కతుర్తి వద్ద బీఆర్ఎస్ పార్టీ 25వ రజతోత్సవ సభకు తెలంగాణ రాష్ట్రం నుండి భారీగా జనాలు తరలి వచ్చినట్లు కోటపల్లి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అనిల్ కుమార్ తెలిపారు. ఆదివారం నిర్వహించిన సభకు ముఖ్య అతిథిగా కేసీఆర్ రానున్నాడని ఆయన మాటలను వినేందుకు ఆసక్తిగా ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చారని ఆయన అన్నారు. రానున్నది టీఆర్ఎస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెచ్చుకున్న ప్రజలు రెండేళ్లలోనే అష్ట కష్టాలు అనుభవిస్తున్నారని, గత పది సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాలుగా అభివృద్ధి పథకాలను సంక్షేమ పథకాలను అందించడం జరిగిందని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి శూన్యమని గ్రామ గ్రామాన ప్రజలు బహిరంగంగానే చెబుతున్నారని గుర్తు చేశారు. సభకు టీఆర్ఎస్ పార్టీ సీనియర్ జూనియర్ నాయకులతోపాటు కార్యకర్తలు అభిమానులు భారీగా తరలివచ్చినట్లు ఆయన తెలిపారు.

## అలియాబాద్ లో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27)**



బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న బీ ఆర్ ఎస్ శ్రేణులు

బీఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవం పునస్కరించుకొని ఆదివారం శామీర్ పేట మండలం అలియాబాద్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సరసం మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలవేసి,పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గుర్క కుమార్ యాదవ్, జగదీష్ గౌడ్, శ్రీనివాస్,ప్రభాకర్ రెడ్డి, మల్లేష్, జి.గోపి, వెంకటేష్, ఇమ్రాన్, లింగం, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తి రజతోత్సవ సభకు తరలి వెళ్ళిన బంటారం బిఆర్ఎస్ నేతలు.....

**బంటారం,మేజర్ న్యూస్,(ఏప్రిల్ 27):**



బిఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు బంటారం మండలం నుంచి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. బంటారం మండల బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దుర్గం చెరువు మల్లేశం ఆధ్వర్యంలో మండలంలోని రొంపల్లి, నాగవరం, బంటారం ,మంగ్రాస్ పల్లె , తోర్మామిడి, బస్వాపురం, బోపునరం,యాచారం, సల్బత్తాపూర్ , మద్వాపూర్ వివిధ గ్రామాల నుంచి బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు.సభకు వెళ్ళిన వారిలో రొంపల్లి సర్పంచ్ భర్త చందు సింగ్,మాజీ సర్పంచ్ కే .వీరప్ప,యువ నాయకులు శ్రీనివాస్,చంద్రశేఖర్ రెడ్డి ,ఎనుగొండ అశోక్, సయ్యద్ ఫెరోజ్ పటేల్,బి .ప్రవీణ్ కుమార్,కొల్లూరి సాయిలు,డి.రాములు,పి.నర్సిలు, టి.హనుమంతు,వీరేశం బాబు,బి. బలరాం,ఎం.రవి,ఎండి కాజా భాషా,కమ్మరి నరసింహులు,ఎండి. రియాజుద్దీన్ ,తోకల అనంతరాం, వివిధ గ్రామాల ప్రజలు,నాయకులు ఉన్నారు.

# ఆయూష్ కార్వాన్ డిస్పెన్సరీ శాఖ తరపున హెల్త్ అవేర్‌నెస్ కార్యక్రమానికి నగరవాసులనుంచి విశేష స్పందన



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ రాష్ట్ర ఆయూష్ శాఖ ఆదేశాలమేరకు ఆయూష్ శాఖ ప్రభుత్వ ఆయుర్వేదిక్ డిస్పెన్సరీ కార్వాన్ శాఖ ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా కార్వాన్ పరిసరాల్లోని శ్రీసరస్వతి శిశు మందిర్ హైస్కూల్‌లో,కుల్సుంపురా పార్కు,కార్వాన్ అర్బన్ పబ్లిక్ హెల్త్ సెంటర్ అంగన్‌వాడి కేంద్రాల్లో ప్రత్యేకంగా న్యూట్రి షియన్,ఏనిమియా,యోగాలను నిర్వహిస్తున్నారు. ఇందులో పాల్గొన్న వారికి సంపూర్ణ ఆరోగ్యంపై తీసుకోవల్సిన జాగ్రత్తల గురించి,క్లుప్తంగా వారికి తగిన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి డా. సి.నర్మద,డా. ఈ. లక్ష్మిదేవి,ఫార్మసిస్ట్ బి. వీరామణి,సిబ్బంది జహూర్ ,సి. వీరన్న, లక్ష్మి, యోగా ఇన్‌స్ట్రక్టర్,ఆశా వర్కర్స్‌లు పాల్గొన్నారు.





## ఉగ్రదాడిలో అమరులైన వారికి సంఘీభావం బడంగ్ పేట్ మాజీ వైస్ చైర్మన్ చిగురింత నర్సింహారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 27): జమ్మూ కాశ్మీర్ పహల్గంలో జరిగిన ఉగ్రదాడిలో అమరులైన వారికి బడంగ్ పేట్ మాజీ వైస్ చైర్మన్ చిగురింత నరసింహారెడ్డి సంఘీభావం తెలిపారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జమ్ము కాశ్మీర్లో ఉగ్రదాడిలో అమరులైన వారికి సంఘీభావం నిర్వహించినటువంటి కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. చిగురింత నర్సింహారెడ్డి మాట్లాడుతూ... దేశం మొత్తం ఉగ్రవాదాన్ని ముక్తకంఠంతో వ్యతిరేకించాలన్నారు. ఉగ్రదాడికి పాల్పడిన వారిపై హేయమైన చర్య తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కార్యకర్తలు నేతలు యువకులు కాలనీవాసులు మహిళలు పాల్గొన్నారు.

## తాజా కిచెన్ - రుచి, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణకు పరిపూర్ణ నిదర్శనం



సోమాజిగూడ/మేజర్ న్యూస్: హైదరాబాద్ నగరంలోని ప్రముఖ ప్యూర్ వెజిటేరియన్ రెస్టారెంట్ “తాజా కిచెన్” మరో మైలురాయిని సాధించింది. రెండు లక్షల మందికి పైగా సభ్యులు కలిగిన “ఫుడీస్ ఇన్ హైదరాబాద్ రీ లోడెడ్” గ్రూప్‌కు చెందిన సుమారు 20 మంది ఫుడ్ లవర్స్, తాజా కిచెన్ అమీర్‌పేట్ బ్రాంచ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు తాజా కిచెన్ పరిచయం చేసిన సౌత్ ఇండియన్ మినీ థాలీని ప్రారంభించారు.తాజా కిచెన్ ఫౌండర్ విఘ్నేశ్ మన్నే, అతిథులకు స్వయంగా కిచెన్ టూర్ నిర్వహిస్తూ, ప్రపంచ స్థాయి హైజీన్ ప్రమాణాలు మరియు పరిశుభ్రతా విధానాల్ని వివరించారు. రెస్టారెంట్ లో ఉచితంగా అందించబడుతున్న ఆర్వో నీటి పై అతిథులు ప్రత్యేకంగా ప్రశంసలు అందించారు. (ఇక్కడ బాటిల్ వాటర్ విక్రయించడం జరగడం లేదు.)అదేవిధంగా, స్టెరిలైజింగ్ మిషన్ల ద్వారా గ్లాసులు, ప్లేట్లు శుభ్రం చేసే విధానాన్ని ప్రత్యక్షంగా చూసి అతిథులు హోటల్ యాజమాన్యం పై ప్రశంసల వర్షం కురిపించారు. ఎకో ఫ్రెండ్లీ బయోడీగ్రేడబుల్ ప్యాకేజింగ్ వినియోగం కూడా ప్రత్యేక అభినందనలు అందుకుంది. ఈ టూర్ లో పాల్గొన్న ప్రతి ఫుడీ, తాజా కిచెన్ ప్రామాణికత, పరిశుభ్రత, సత్యనిష్ఠపై మక్కువతో అభినందనలు తెలిపారు. “స్వచ్ఛత, రుచి, పర్యావరణ హితం” అన్న నినాదానికి నిజమైన ప్రతిరూపంగా తాజా కిచెన్ నిలిచిందని వారు ఏకభిప్రాయం వ్యక్తం చేశారు.

## జగద్గిరిగుట్ట నుంచి వరంగల్ సభకు తరలివెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు



కొంపల్లి, మేజర్‌న్యూస్‌: నిన్న వరంగల్‌లో జరిగిన భారత రాష్ట్ర సమితి 25వ ఆవిర్భావ రజతోత్సవ వేడుకల భారీ బహిరంగ సభకు ఆదివారం ఉదయం 126 డివిజన్ జగద్గిరిగుట్ట నుంచి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ ఆధ్వర్యంలో వరంగల్‌కు బయలుదేరివెళ్లారు. ముందుగా జగద్గిరిగుట్టలోని మగ్దూంనగర్‌తో పాటు పలు కాలనీల్లో ఏర్పాటు చేసిన జెండావిష్కరణ కార్యక్రమాల్లో కార్పొరేటర్ జగన్ ముఖ్య అతిథిగా విచ్చేసి బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి బీఆర్ఎస్ శ్రేణులకు పార్టీ ఆవిర్భావ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పెద్ద ఎత్తున జై తెలంగాణ.. జై కేసీఆర్.. అంటూ నినాదాలు చేస్తూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సులలో కార్యకర్తలతో కలిసి కార్పొరేటర్ జగన్ వరంగల్ సభకు తరలివెళ్లారు.

## 7వ వార్డులో బిఆర్ఎస్ జెండా ఆవిష్కరించిన ఖలీల్



ఆమనగల్లుమేజర్ న్యూస్ (ఏప్రిల్ 27) మున్సిపాలిటీలోని 7వవార్డులో బి ఆర్ఎస్ పార్టీ జెండాను స్థానిక నాయకులతో కలిసి మైనార్టీ నాయకుడు సయ్యద్ ఖలీల్ ఎగరవేశారు. అనంతరం వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లోబిఆర్ఎస్ 25 సంవత్సరాల రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ముందుగా సమకూర్చుకున్నవాహనాలలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రఘు, నిరంజన్ యాదయ్య ,సాయిలు, సతీష్ రాములు, కాలనీవాసులు మహిళలు.తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్లో ఉగ్రవాద దాడిని ఖండిస్తు ర్యాలీ...




ముషీరాబాద్ మేజర్ న్యూస్ :కాశ్మీర్లో ఉగ్రవాద దాడిని ఖండిస్తు రాయాస్ వెల్ఫర్ అసోసియేషన్ వివేక్ నగర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యములో ర్యాలీ ముషీరాబాద్ లోని గాంధీనగర్ డివిజన్ చిక్కడపల్లి వివేక్ నగర్లో శ్రీ త్యాగరాయగాన సభ నించి ఆంధ్రా బ్యాంక్ వరకు ర్యాలీ టి గోపాల్ అధ్వర్యంలో తీయడం జరిగింది. ఈ ర్యాలీకి దోనేతి సత్యం, వాణి శాస్త్రి, పిఎన్ రావు, లక్ష్మీనారాయణ, గోవర్ధన్, రాజు అన్నిపార్టీలనించి నాయకులు జీహెచ్ఎంసీ కార్మికులు స్థానికులు ఇంకా ఇథారులు పాలుగొన్నారు

## గాజులు కొనని రోజున కథల సంపుటి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :యువకవి, రచయిత, కథకుడు కె.పి.లక్ష్మినరసింహ కథల సంపుటి గాజులు కొనని రోజున ను ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.కాశీం ఆవిష్కరించారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కేంద్రం సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత డా.పసునూరి రవీందర్ అధ్యక్షతన జరిగిన ఆవిష్కరణ సభలో ప్రొఫెసర్ కాశీం మాట్లాడుతూ కెపి లక్ష్మి నరసింహ కథలు జీవితాల నుంచి వచ్చివని తెలిపారు. సమాజాన్ని పుట్టి పీడిస్తున్న అనేక సమస్యల్ని లక్ష్మి నరసింహ కథల ద్వారా తెలియజేశాడని అన్నారు. ప్రముఖ కవయిత్రి కొల్లాపురం విమల మాట్లాడుతూ సమాజంలో ఉన్న అనేక సమస్యలకు లక్ష్మి నరసింహ మంచి పరిష్కారాలు చూపారని తెలిపారు. ప్రముఖ చరిత్ర పరిశోదకులు సంగిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ అంబేద్కర్ ఐడియాలజీతో మంచి కథలు రాస్తున్న యువకుడు లక్ష్మి నరసింహ అని తెలిపారు. ఈ కథా సంపుటిని డా. సిద్దెంకి యాదగిరి పరిచయం చేశారు. ఈ సమావేశంలో ప్రముఖ కథకుడు, విమర్శకులు వెల్దండి శ్రీధర్, తెలంగాణ సాహితి రాష్ట్ర ఉపాధ్యక్షులు అనంతోజు మోహన్ కృష్ణ, కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీతలు తగుళ్ల గోపాల్, రామేష్ కార్తీక్ నాయక్ అర్చన తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 29న కడ్తాల్‌లో భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమం

★ముఖ్య అతిథులుగా హాజరుకానున్న జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు : తహసీల్దార్ ముంతాజ్ బేగం

కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 27): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న భూభారతి చట్టం-2025పై అవగాహన కార్యక్రమాన్ని ఈనెల 29న నిర్వహించనున్నట్లు కడ్తాల్ తహసీల్దార్ ముంతాజ్ బేగం తెలిపారు. స్థానిక ఎంబిఎ గార్డెన్‌లో ఉదయం 10గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై భూభారతి చట్టం పై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు తహసీల్దార్ వివరించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాలు, తాండాల రైతులు, నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని తహసీల్దార్ కోరారు.

## వ్యక్తిపై దాడిచేసిన నలుగురిపై కేసు నమోదు

నందిగామ, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 27): నందిగామ మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన జంగయ్య అనే వ్యక్తిపై అదేగ్రామానికి చెందిన కొంగర మహేష్, కొంగర యాదమ్మ, కొంగర శేఖర్, కొంగర వెంకటేష్‌లు దాడిచేసి అసభ్య పదజాలంతో దూషించినట్లు బాధితుడు జంగయ్య నందిగామ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేయడం జరిగిందని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు బాధితుడిని మాట్లాడాలని ఇంటికి పిలిచి దాడిచేయడంతో అతని ఫిర్యాదు మేరకు ఆదివారం నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ వెల్లడించారు.

# అర్ధరహితంగా కాంగ్రెస్ పథకాలు.. బీఆర్ఎస్ వైపు చూస్తున్న జనాలు ....



బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించిన మున్సిపాలిటీ అధ్యక్షుడు మందడి సురేందర్ రెడ్డి.

**ఘట్ కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27) :**

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేకతతో బీఆర్ఎస్ పార్టీకి ఆదరణ పెరుగుతుందని పోచారం మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మందడి సురేందర్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని ఇస్మాయిల్ ఖాన్ గూడ, యంనంపేట్, నారపల్లి, పోచారం, అన్నోజిగూడ ప్రాంతంలోని అన్ని కాలనీలలో ఆదివారం జెండా పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. అన్నోజిగూడ అయ్యప్ప స్వామి ఆలయం సమీపంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డితో కలసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాధించిన అనంతరం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణను దేశంలోనే మొదటి స్థానంలో నిలిపారని అన్నారు. అనంతరం వరంగల్ ఎల్కతుర్తి లో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు మున్సిపాలిటీలోని అన్ని గ్రామాల నుంచి భారీగా నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్లు సాయి రెడ్డి, హరిప్రసాద రావు, రవీందర్, నాయకులు బద్దం జగన్ మోహన్ రెడ్డి, నర్రి కాశయ్య, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, అబ్బవతి నరసింహ, ఆకిటి బాల్ రెడ్డి, మోటుపల్లి శ్రీనివాస్, మహమ్మద్ అక్రమ అలీ, కె.ఎం.రెడ్డి, పయ్యావుల లక్ష్మి, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అత్యుత్తమ మార్కులను సాధించిన ఆల్ఫోర్స్ విద్యార్థినీ, విద్యార్థులను అభినందించిన నరేందర్ రెడ్డి




**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఏప్రిల్, 27):**

ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులను సాధించిన ఆల్ఫోర్స్ విద్యార్థినీ, విద్యార్థులను ఆ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వీ. నరేందర్‌రెడ్డి అభినందించారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ఔషపూర్ లో గల ఆల్ ఫోర్స్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన అభినందన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు పుష్పగుచ్చం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పటిష్ట ప్రణాళికతో విద్యాబోధన, పర్యవేక్షణ, విద్యార్థుల నిరంతర కృషితోనే ఇలాంటి ఘన విజయాలు సాధ్యమని తెలిపారు. సీనియర్ ఎంపీసీ విభాగంలో మొహమ్మద్ అబ్దుల్ దిశాస్, వి. అక్షయ్ 993 మార్కులు, వి. గురుచరణ్ 990, సీనియర్ బైపిసి విభాగంలో సిహెచ్. నవీన్ దాస్ 992, జూనియర్ ఎంపీసీ విభాగంలో ఎం.వైష్ణవి 467, ఎస్.సమన్విత 466, ఎం.వివేక్ వర్ధన్ 465, 14 మంది విద్యార్థులు 460 పైగా మార్కులు సాధించారని తెలిపారు. జూనియర్ బైపిసి విభాగంలో ఆర్బాజ్ 433, రుహీన బేగం 428 మార్కులు సాధించడం హర్షదాయకమని పేర్కొన్నారు.

## టేకులపల్లి లో ఘనంగా బీరప్ప బోనాల జాతర....



**మోమిన్ పెట్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27):**

మండల పరిధిలోని టేకులపల్లి గ్రామంలో ఆదివారం శ్రీశ్రీశ్రీ బీరప్ప కామరతి మల్లన్న జాతరమహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. బోనాల జాతర కార్యక్రమంలో భాగంగా గొల్ల కురుమ సంఘం ఆధ్వర్యంలో మహిళలు ఇంటింటి నుంచి పెద్ద ఎత్తున బోనం ఎత్తి ఊరేగింపుగా భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలో వాడవాడలా పోతురాజుల విన్యాసంతో ఊరేగింపుగా బోనాలు తీసుకెళ్లి నైవేద్యం సమర్పించారు. భక్తులు బీరప్ప కామరతి మల్లన్న కు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి కృపకు పాత్రులైనారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మల్లికార్జున గొల్ల కురుమ సంఘం గ్రామ పెద్దలు, గ్రామస్తులు ,తదితరులు పాల్గొన్నారు.

## పహల్గం ఉగ్రదాడి హేయమైన చర్య......

**ఉగ్రవాదాన్ని అంతం చేయాలి**

**అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,నత్తి మైసయ్య**

**మేడిపల్లి,మేజర్ న్యూస్( ఏప్రిల్ 27):**

పహల్గం ఉగ్రదాడి హేయమైన చర్య అని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,నత్తి మైసయ్యదఅన్నారు. ఈ మేరకు ఆదివారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 323వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.అనంతరం నత్తి మైసయ్య మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ పహల్గం లోజరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని,ధైర్యంగా ఎదుర్కొనే దమ్ము లేక పాకిస్తాన్ ఉగ్రవాదుల ముసుగులో అమాయకమైన భారతీయులపై దాడి చేయడం దురదృష్టకరమని, తక్షణమే కేంద్ర ప్రభుత్వం పాకిస్తాన్ పై కఠిన చర్యలు తీసుకొని ఉగ్రవాదాన్ని అంతమొందించాలని నత్తి మైసయ్య అన్నారు. అదేవిధంగా అమరులకు నివాళులర్పిస్తూ వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భూపతి రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసయ్య,రాపోలు శ్రీరాములు,గరుగుల యాకయ్య, బండారి సాయి,ఏసు రాజు,చిల్ల అంజయ్య,సవరపు బయన్న, తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వల్లనే మాదిగలకు 9 శాతం రిజర్వేషన్ :

**పిడమర్తి రవి, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ - ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు : పిడమర్తి రవి**



**మేడ్చల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27) :**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వల్లనే మాదిగలకు 9 శాతం రిజర్వేషన్ వచ్చిందని మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి అన్నారు. ఆదివారం మేడ్చల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గుండ్ల పోచంపల్లి పురపాలక సంఘం ఎస్సీ సెల్ అధ్యక్షులు కుంద భానుచందర్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకన్నారు. అనంతరం డాక్టర్ పిడమర్తి రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తన మంత్రులందరు కలిసి మాదిగలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదిస్తూ తొమ్మిది శాతం రిజర్వేషన్ ఇచ్చే విధంగా కృషి చేశారని ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. మాదిగల చిరకాల స్వప్నం ఎస్సీ వర్గీకరణ కాంగ్రెస్ తోనే సాధ్యమైందని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నందుకు కాంగ్రెస్ పెద్దలందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కావలి చిన్నయ్య ముదిరాజ్, మీసాల మల్లేష్, కుండ ప్రవీణ్ కుమార్, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం.....

**చాకల్ పల్లి గ్రామంలో ఘటన**

**చౌడాపూర్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27):**



చౌడాపూర్ మండల పరిధిలోని చాకల్ పల్లి గ్రామంలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో గ్రామానికి చెందిన హరిజన్ మల్కమ్మ ఇల్లు పూర్తిగా కాలిపోయి దగ్ధమైంది. వివరాల్లోకి వెళ్తే కుటుంబసభ్యులు ఆదివారం వ్యవసాయ పనుల మీద పొలం దగ్గరికి బయటకు వెళ్లారు. అంతలోనే షార్ట్‌సర్క్యూట్‌తో ఇంట్లో నిప్పంటుకుంది. ఇంట్లో ఉన్న సామాన్లు,వస్తువులు,తినుబండరాలు,దుస్తులు పూర్తిగా దగ్ధమయ్యాయి. గ్రామస్థులు గమనించి నీటితో మంటలను చల్లార్చారు. అనంతరం గ్రామస్తుల సహాయంతో మంటలను పూర్తిగా ఆర్పివేశారు. ఇల్లు పూర్తిగా దగ్ధం కావడంతో హరిజన్ మల్కమ్మ కుటుంబం కట్టుబట్టలతో బయటే ఉన్నారు. పై అధికారులు స్పందించి బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## ఈనెల 28న పలు వాహనాల వేలం ....

**మోమిన్ పెట్ ఎక్సైజ్ సీఐ సహదేవుడు**

**మోమిన్ పెట్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27)ం**

:వికారాబాద్ జిల్లా ప్రో హిబిషన్ ఎక్సైజ్ అధికారుల ఆదేశాల మేరకు మోమిన్ పెట్ ఎక్సైజ్ ప్రోహిబిషన్ కార్యాలయంలో నేడు వాహనాల వేలం వేయనన్నట్లు మోమిన్ పెట్ ఎక్సైజ్ సిఐ సహదేవుడు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ కేసుల్లో పట్టుబడిన మోటర్ సైకిల్ కార్లు పలు వాహనాలు స్క్రాపింగ్ ప్రక్రియలు ఉన్నందున ఈనెల 28 న ఉదయం 11 గంటలకు మోమిన్పేట్ ఎక్సైజ్ కార్యాలయంలో వాహనాలను వేలం ఉన్నట్లు ఆసక్తి గలవారు వేలంలో పాల్గొనవలసిందిగా తెలిపారు.

# హిందువులు జాగృతం కావాలి...

## రాష్ట్ర సాధు పరిషత్ అధ్యక్షులు శంకర్ స్వామీజీ

పెద్దేముల్ ,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27)

హిందువులు జాగృతం కావలసిన అవసరం ఇదేనని లేదంటే రాబోవు రోజుల్లో హిందువుల జీవనం కష్టతరం కావడం ఖాయమని రాష్ట్ర సాధువు పరిషత్ అధ్యక్షులు శ్రీ శంకర్ స్వామీజీ అన్నారు.ఆదివారం విశ్వహిందూ పరిషత్ సామాజిక సమరసత అభ్యాన్ లో భాగంగా మండల పరిధిలోని కందనెల్లి తండా, ఘజీపూర్, పెద్దేముల్ గ్రామాల్లో సమరసాత యాత్ర జరిగింది. ఆయా గ్రామాల్లో యాత్రకు యువకులు గ్రామస్తులు భారీగా స్వాగతం పలికి పాల్గొన్నారు.మండల కేంద్రంలో జరిగిన యాత్రలో చిన్నారులు చేసిన కోలాటం, ఆలపించిన భజన సంకీర్తనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా శంకర్ స్వామీజీ మాట్లాడుతూ.... గడప వరకే మన కులం...గడప దాటితే మనమంతా హిందువులమని భావించాలని లేదంటే రానున్న రోజుల్లో బంగ్లాదేశ్ మరియు పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో హిందువులపై అత్యాచారాలు హత్యలు జరిగిన ఘోరాలు మనం



నిత్యం చూస్తూనే ఉన్నాం అంతేకాకుండా గత నాలుగు రోజుల క్రితం జమ్మూ కాశ్మీర్ ని బహల్గాం లో పర్యాటకులపై ఉగ్రవాదులు హిందువులని ధర్మమడిగి పక్కాగా నిర్ధారించుకొని బుల్లెట్ కబర్ధన్ కురిపించి దారుణంగా హత్యలు చేశారని గుర్తు చేశారు.ఈ ఘటన యావత్ దేశ ప్రజల మనసు కలచి వేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వాత్మానంద స్వామీజీ, విశ్వహిందూ పరిషత్ సామాజిక సమరసత తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ధనుంజయ్, నాయకులు శ్రీశైలం ,సంగమేశ్వర్ , పురు గూర్తి మోహన్ రెడ్డి, విద్యాసాగర్ , జక్కుల వీరప్ప, నల్ల రంగారెడ్డి ,నల్ల శ్రీనివాస్ రెడ్డి, వడ్ల రాములు ,చాకలి శేఖర్ ,సానం శ్రీనివాస్ ,పరిపూర్ణ చారి, మరియు బజరంగ్దళ్ హిందు వాహిని కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# పూర్వం అపూర్వం...

## విద్యార్థుల అపూర్వ సమ్మేళనం...



పెద్దేముల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27):

పూర్వం అపూర్వం 2002- 2003 సంవత్సరం పదవ తరగతి జడ్.పి.హెచ్.ఎస్ కందనెల్లి పాఠశాల విద్యార్థులు ఆదివారం రోజు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. గత 22 సంవత్సరాల క్రితం పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు మళ్లీ కలవడంతో ఆనందంగా ఆత్మీయ సమ్మేళనాన్ని పూర్తి చేసుకున్నారు. గతంలో విద్యార్థి దశలో ఉన్నటువంటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆనందంతో పడిపోయారు. విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులకు శాల్వా పూలమాలతో పాటు మెమెంటో లు అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విశ్వనాథ్ జోషి, గీత, శ్రీదేవి,బాలమణి,జ్యోతి, ఉపాధ్యాయులు విక్రం రెడ్డి,రమేష్, సుధీర్, విక్రమ్ కుమార్, గోపి,చిన్న రమేష్ ,ప్రదీప్, ప్రవీణ్ కుమార్ ,ప్రశాంత్ రెడ్డి ,ముతాలిబ్ ,వాజిద్ ,నీలాంబిక,సంగీత, సంధ్యారాణి,నవనీత,భాగ్యలక్ష్మి, శ్రీనివాస్, వెంకటయ్య,గోరయ్య, శివకుమార్, శ్రీనివాస్, నరేష్, ఇంద్రా కుమార్ ,గోపి ,తదితరులు పాల్గొన్నారు.

# మాన్ కీ బాత్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వీక్షించాలి

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి. సదానంద రెడ్డి

## కామారెడ్డి గూడలో మాన్ కీ బాత్ నువీక్షించిన బీజేపీ నేతలు

వికారాబాద్ , మేజర్ న్యూస్( ఏప్రిల్ 27)

:ప్రతినెల ఆఖరి ఆదివారం నాడు జరిగే మాన్ కీ బాత్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వీక్షించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి. సదానంద రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని కామారెడ్డి గూడ గ్రామంలో మాన్ కీ బాత్ కార్యక్రమాన్ని బీజేపీ నేతలతో కలిసి ఆయన వీక్షించారు. మాన్ కీ బాత్ కార్యక్రమంలో దాదాపు 50 మంది గ్రామస్తులు పాల్గొని వీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని




ఆఖరి ఆదివారం రోజున వీక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మనకు ఉపయోగపడే ఎన్నో అంశాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ కార్యక్రమంలో ప్రస్తావిస్తారని తెలిపారు.కాబట్టి గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క వ్యక్తిని ఈ కార్యక్రమంలో పాల్గొనే విధంగా చూడాలని ఆయన సూచించారు.దేశం నలుమూలల సామాన్యులు చేస్తున్నటువంటి అనేక కార్యక్రమాలు ఇందులో తెలుస్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో-కన్వీనర్ అమరేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ టి. శ్రీదేవి,కే. నరసింహారెడ్డి , బూత్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు సంజీవరెడ్డి, లక్ష్మి, గోవర్ధన్ రెడ్డి, బుచ్చన్న, రాములు,మాణిక్యమ్మ గారు తదితరులు పాల్గొన్నారు.

# మరువలేని పదం.... స్నేహం....

## వైభవంగా 1995-96 పూర్వ విద్యార్థుల ఆత్మీయ పూర్వ విద్యార్థుల సమ్మేళనం



కీసర, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27 ):

ఏరా బాగున్నావా... ఎన్నిరోజులైంది మనం కలువకా, అంతా మంచిదేనా..జర మనం అప్పుడప్పుడు కలుసుకుందాం బాగుంటుంది అంటూ ఆత్మీయంగా కీసర పూర్వ విద్యార్థులు పలకరించుకొని యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కీసర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1995-1996 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం రాంపల్లి దాయర గ్రామంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. పాఠశాల నాటి జ్ఞాపకాలను, చిలిపి పనులను స్మృతులను గుర్తు చేసుకొని సందడి చేశారు. జీవితంలో మరువలేని పదం ఉందంటే స్నేహం మాత్రమే కాబట్టి మనం ఎప్పటికి ఇలాగే కలుసుకొని

# వరంగల్ సభకు తరలించేందుకు మద్యం, డబ్బు ఏరా...

## అయినా మొగ్గుచూపుని జనం

## మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డ కింది అంజయ్య

కోటపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27):

ఆదివారం వరంగల్ లోని ఎల్కతుర్తి వద్ద నిర్వహించిన 25వ రజతోత్సవ సభ కు గ్రామాలలో ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసి జనాలను భారీగా తరలించేందుకు మద్యం, మనీ ఎరా వేసిన సభకు వెళ్లేందుకు జనాలు ముగ్గు చూపలేదని కోటపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డకింది అంజయ్య తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ... వరంగల్లో నిర్వహించిన రజోత్సవ సభకు జనాలను తరలించేందుకు బస్సులను ఏర్పాటు చేసి డబ్బు, మద్యం ఎరా వేసిన జనాలు కేసీఆర్ సభకు వెళ్లేందుకు వెనకడుగు వేశారని నేడు గ్రామాల నుండి వెళ్లిన ఖాళీ బస్సులను చూస్తేనే అర్థమవుతుందని, గత పది ఏళ్ల పాటు ప్రజల రక్తాన్ని పీల్చుకు తిన్న టీఆర్ఎస్ పార్టీ పాలన వద్దనుకుని, స్వచ్ఛమైన పాలన అందించే కాంగ్రెస్ పార్టీని తెచ్చుకున్న ప్రజలు గతంలోనే తప్పు చేశామని ఇకముందు అలాంటి తప్పు చేసి బిఆర్ఎస్ పార్టీకి అమ్ముడుపోమని ప్రజలు అనుకుంటున్నట్లు ఆయన తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో ఏదో మలుపుతామని ఏర్పాటు చేసుకున్న సభతో ఏమి ఒరిగేది లేదని అది జనాలకు తెలుసుకొని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీల్లో భాగంగా ఒక్కొక్కటి అమలు పరుస్తూ ప్రజా అభివృద్ధిని ముందుకు తీసుకెళు తుందని హితవు పలికారు. త్వరలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ అన్ని పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం సాధిస్తారని గుర్తు చేశారు. ఈ మీడియా సమావేశంలో మాజీ మత్స్య శాఖ మండల అధ్యక్షులు బందయ్య, నాయకులు రాంరెడ్డి, నర్సింలు, విట్టల్ గౌడ్, ఎల్లయ్య, పెంటా రెడ్డిలు ఉన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య